తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

18-06-2026

గురువారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 130

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4/–



తెలుగు దినపత్రిక

www.siridaily.com

సిరి

People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575


# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు



## ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది

- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- కులమాతలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం
- ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్
- స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి, జూన్ 17 సిరి న్యూస్: :**

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. మిగతా 2 లో



# సర్కారు హామీకి రెండు నెలలు..!

## విద్యుత్ ఆర్టీసియన్లను నట్టేట ముంచిన ప్రభుత్వం

- సమస్య పరిష్కారం వైపే చూడని మంత్రి భట్టి
- మొన్న ఆర్టీసీ.. నేడు ఆర్టీసియన్ల వంతు!
- ఇరవై వేల మంది ఉద్యోగుల ఆశలు అడియాశలు
- ఈఎల్, సీఎల్, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్
- కేవలం నోటీసులకే పరిమితమైన కార్మిక శాఖ వ్యవహారం
- టీజీఆర్టీసీ ఉద్యోగుల తరహాలోనే ఆర్టీసియన్ల దగా
- ఐఏఎస్ అధికారి మొండివైఖరితో తప్పని తిరుగుబాటు హెచ్చరిక

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

'మేము మీకు అండగా ఉంటాం.. మీ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం' అని సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క 20 వేల మంది ఆర్టీసియన్ల సమస్య పరిష్కారానికి ఇచ్చిన హామీకి సరిగ్గా నేటికీ రెండు నెలలు గడుస్తోంది. గత ఏప్రిల్ 18న సమ్మె విరమణ సందర్భంగా ఇచ్చిన ఈ మాట నీటి మూటగానే మిగిలిపోయింది. అప్పట్లో పది రోజుల పాటు సాగిన సమ్మె వల్ల విద్యుత్ శాఖకు ఆర్థిక నష్టం రావడంతో పాటు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ పెద్దల మాటను నమ్మి ఆర్టీసియన్లు తమ సమ్మెను విరమించుకున్నారు. కానీ, నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోకపోగా.. ఆ అంశంపై మాట్లాడటానికి ఏ ఒక్క అధికారి కూడా ఇష్టపడకపోవడం గమనార్హం. నమ్మి వస్తే ప్రభుత్వం తమను నట్టేట మిగతా 2 లో


VAHAN SARATHI


## భారత సాఫ్ట్వేర్ హ్యాక్?!

- 'సారథి'పై విదేశీ హ్యాకర్ల దృష్టి
- దేశ వ్యాప్తంగా నిలిచిన రవాణా సేవలు

.. వివరాలు 2లో

# బ్రేక్ డౌన్ జరగకుండా చూడండి

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- త్వరలో సబ్ స్టేషన్ ఆపరేటర్లకు వాకీటాకీలు
- సాంకేతిక సమస్య పరిష్కారానికి కింది స్థాయిలో సమన్వయము అవసరం
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్

2



# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలి

- బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

2



# హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

- భారత నావికుల రక్షణ మాకు ముఖ్యం
- హర్మూజ్‌పై ఆంక్షలు తొలగించడం ప్రపంచానికి అవసరం
- ట్రంప్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ
- మోడీ తనకు మంచి మిత్రుడు అంటూ మరోమారు ట్రంప్ వ్యాఖ్య

2

# బాయిబాట కార్యక్రమంలో కార్మికులతో ముఖాముఖి

## అండర్ గ్రౌండ్ మైనింగ్ కు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్

- సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడతాం

**గోదావరిఖని, జూన్ 17 సిరి న్యూస్: :**

సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా గోదావరిఖనిలోని 11 ఇంక్లైన్ గనుల కార్మికులతో టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, సింగరేణి కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం తమ పార్టీ, హెచ్ఎంఎస్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన తమను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కవిత అన్నారు. మిగతా 2 లో





# ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

- రాష్ట్రంలో ఆదాయ వనరులు తగ్గిపోతున్నాయి
- ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వాన్ని నిలదీత
- అవినీతి ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ నేత

**ఖమ్మం, జూన్ 17 (సిరి న్యూస్: :**

ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి క్షీణిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన మిగతా 2 లో

# రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

- 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, జూన్ 17 సిరి న్యూస్: :**

ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మిగతా 2 లో

## బ్రేక్ డౌన్లు జరగకుండా చూడండి

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని, తరచూ ఎదురవుతున్న బ్రేక్ డౌన్ ల నివారణకు చర్యలు తీసుకొవాలని టిజిఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ కోరారు. వాక్ అలాంగ్ ది లైన్ కార్యక్రమంలో భాగంగా మెహిదీపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ఫీడర్లను, ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ.. ఫీడర్లలో బ్రేక్డౌన్ రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య తెలుసుకుంటే పరిష్కారం లభిస్తుంది. అందుకే ఎవరి పరిధిలో వాళ్ళు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ కోరారు. హైదరాబాద్ ప్రాంతంలో బ్రేక్ డౌన్ వస్తే సీబీడీ ఆపరేషన్ ల మధ్య సమన్వయము లోపించి అంతరాయాలు నివారించడంలో ఆలస్యం అవుతుందన్నారు. సబ్ స్టేషన్ ఆపరేటర్లకు సీబీడీ గ్యాంగ్లకు వాకీటాకీ లు ఇస్తామని అయన అన్నారు. రానున్న వర్ష కాలంలో కరంట్ పోవద్దన్న లక్ష్యంతో పనిచేయాలి అప్పుడే అంతరాయాలు నివారించవచ్చని అయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిబ్బందితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## భారత సాఫ్ట్వేర్ హ్యాక్?!

- **పాకిస్తాన్, చైనా హ్యాకర్లపైనే అనుమానం**
- **మన సమాచారం సురక్షితం**
- **నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ తెలంగాణ కోఆర్డినేటర్ ఎస్ కాశి రెడ్డి**

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

భారత రవాణా శాఖ యాప్ పై హ్యాకర్స్ కన్ను పడింది. దేశీయ వాహన వ్యవస్థకు సంబందించిన వ్యవస్థను ఇబ్బందులపాలు చేయడమే లక్షంగా విదేశీ హ్యాకర్లు కుట్రలు పన్నారు.ప్రభుత్వ ఆర్థిక ఆదాయాలకు సంబందించిన సాఫ్ట్వేర్ ను హ్యాక్ చేయడం ఎన్నో ఏళ్లుగా జరుగుతోంది. ఐతే వీటిని సైబర్ క్రైమ్ విభాగం తో పాటు మన సాంకేతిక విభాగం ఎప్పుడు ఎదుర్కొంటూనే వస్తుంది. కానీ గత మూడురోజులుగా జరుగుతున్న సారథి యాప్ సర్వర్ డౌన్ కావడానికి పాకిస్తాన్ లేదా చైనా హ్యాకర్స్ కారణం కావొచ్చని నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ తెలంగాణ కో ఆర్డినేటర్ కాశి రెడ్డి అనుమానం వ్యక్తం చేసారు. మునుపెన్నడూ లేని విదంగా సారథి యాప్ సర్వర్ డౌన్ కావడానికి హ్యాకర్స్ కారణమని అయన పేర్కొన్నారు.సర్వర్ పనిచేయక దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఇబ్బందులకు గురికాగా కోట్లాది రూపాయల రెవిన్యూ ఆగిపోయింది. ఐతే ఇలా ఆర్థికంగా ప్రభుత్వానికి వెన్నుగా ఉండే సంస్థలను హ్యాక్ చేయడం హ్యాకర్లు చాల పర్యాయాలు చేసారని కాశిరెడ్డి తెలిపారు. సహజంగా ఒక యాప్ పనిచేస్తున్నప్పుడు 5 వేల మంది వాడుతుంటే 95 వేళా మంది వాడిన వత్తిడి కలిగేలా హ్యాకర్స్ పనిచేస్తున్నారు. దింతో ఎక్కడికక్కడ సమస్య తీవ్రమవుతూ వస్తుందని అయన పేర్కొన్నారు.కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఇప్పటికే సైబర్ క్రైం శాఖ ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందని అయన అన్నారు. ఐతే పోర్టల్ సమాచారం మాత్రం సురక్షితమేనని అయన పేర్కొన్నారు.

## రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకతతో చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయని గుడిసె వాసులకు మరో అవకాశం ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. రెండో విడతలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 వేల ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రూఫ్ రీప్లేస్మెంట్ పథకానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు నిర్మిస్తామని.. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రమాదకర ఇంటి పైకప్పుల మార్పునకు రూ. 2 లక్షల వరకు సాయం అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసంపూర్తిగా వదిలిన ఇళ్లను కూడా ఈ పథకంలో ప్రభుత్వం చేర్చనుందన్నారు. లబ్దిదారుడే ఇంటి నిర్మాణదారడని తెలిపారు. బీఎల్సీ విధానంలో నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. పట్టణాల్లో అవసరమైతే జీ ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతి ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వివరించారు.

## హర్మూజ్లో ఆంక్షలు ఉండరాదు

**ప్యారిస్, జూన్ 17 సిరి న్యూస్: :**

హర్మూజ్ జలసంధి వద్ద ఎలాంటి ఆంక్షలు ఉండొద్దని, అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని ప్రధాని మోదీ అన్నారు. అక్కడ వేలాది మంది భారత నావికుల భద్రతే తమకు ముఖ్యమని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫ్రాన్స్లో జరుగుతున్న జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి కోసం ట్రంప్ కృషి చేశారని, హర్మూజ్ తెరవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందన్నారు. ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు కృషి చేసినందుకు అధ్యక్షుడు ట్రంప్నకు మోడీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇరువురి నేతల మధ్య కీలక సంభాషణ జరిగింది. ట్రంప్తో ప్రధాని మోడీ ఇలా అన్నారు.. 'ప్రపంచానికి హోర్ముజ్ను తెరవడం అత్యవసరం. సముద్రయాన స్వేచ్ఛను కచ్చితంగా కాపాడాలని.. దానిపై మనం ప్రత్యేక దృష్టి సారించాలని మేము ఎప్పుడూ చెబుతూనే ఉన్నాం. సముద్ర వాణిజ్య రంగంలో లక్షలాది మంది భారతీయ నావికులు ప్రపంచవ్యాప్తంగా వివిధ సముద్రాల్లో విధుల్లో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను? ఒప్పందంలో నావికుల భద్రతకు భరోసా లభిస్తుందని.. వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నాకు నమ్మకం ఉందని అన్నారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఫ్రాన్స్లో మాకు కొన్ని అద్భుతమైన సమావేశాలు జరిగాయి.

## ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, రాష్ట్రంలో రెవెన్యూ వసూళ్లు తగ్గుముఖం పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో లోపాల కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం ప్రజలకు సరైన సమాచారం ఇవ్వడం లేదని విమర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను లక్ష్యంగా చేసుకుని కేటీఆర్ పలు ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కొందరు వ్యక్తుల ఆర్థిక ప్రయోజనాలు మాత్రం పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో అవినీతి, కమీషన్ల వ్యవహారాలు పెరిగిపోయాయని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులు, యువత, ఉద్యోగులు, పేదల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని విమర్శించారు.

# సర్కారు హామీకి రెండు నెలలు..!

**మొదటి పేజీ తరువాయి**



ముంచిందని విద్యుత్ జాక్ నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యవర్తుల చొరవతో సమ్మె విరమణ.. తీరా చూస్తే దగా అప్పట్లో సర్కారు మొండి పట్టుతో ఆర్టీసియన్లు సమ్మె విరమిస్తేనే చర్చలు అనడం, ఆర్టీసియన్లు సైతం డిమాండ్లు నెరవేరిస్తేనే సమ్మె విరమిస్తాం అని పట్టుబట్టడంతో విద్యుత్ వ్యవస్థ గాడి తప్పే పరిస్థితి వచ్చింది. ఈ తరుణంలో అటు ఆర్టీసియన్లకు, ఇటు ప్రభుత్వానికి మధ్యవర్తులుగా ఎమ్మెల్సీ కోదండరాం, అద్దంకి దయాకర్లు వ్యవహరించి జాక్ నేతలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిపించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేయగా, సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని ఆయన బలమైన భరోసా ఇచ్చారు. ఆ నమ్మకంతోనే కార్మికులు విధుల్లోకి చేరినా.. నేడు రెండు నెలలు దాటినా ఎలాంటి చలనం లేకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**ఆర్టీసియన్లు అడిగిన ప్రధాన డిమాండ్లు ఇవే..**

విద్యుత్ శాఖలో పలు విధాలుగా నియామకం కాబడ్డ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిసియన్ ఉద్యోగులకు ఆర్థిక పరమైన, భద్రత పరమైన,సహజ హక్కులకు సంబంధించి ఎంతో వ్యత్యాసం ఉంది. అందుకే వారితో సమానంగా ఈఎల్, సిఎల్, ప్రమాద బీమా, కల్పించాలని జీతం పెంచాలని, ఏపియెస్ఈబి రూల్స్ వర్తింప జేయాలన్నది ఆర్టీసియన్ల ప్రధాన డిమాండ్లు. ఐతే ఇందులో కొన్నింటి పరిష్కారానికి ఎలాంటి ఇబ్బందులు లేవు కానీ ఎందుకో ప్రభుత్వం ఆ వైపు దృష్టి సారించలేదు.

**అటకెక్కిన కార్మికశాఖ ఒప్పందం..**

ఆర్టీసియన్ల నియామక ప్రక్రియలో యాజమాన్యం, ఉద్యోగ సంఘాలు, కార్మిక శాఖ మధ్య 2017లో ఒక ఒప్పందం జరిగింది. ఆర్టీసియన్లను అప్పట్లో వారి విద్యార్హతను బట్టి 1,2,3,4 గ్రేడ్ లు గా విభజించారు. ఐతే ఐదేళ్ల కొసారి గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని అప్పట్లో కార్మిక శాఖ సమక్షంలో యాజమాన్యం ఒప్పందం చేసుకుంది. ఇప్పటికే ఒప్పందానికి 9 ఏళ్ళు కావస్తోంది. కానీ ఏ ఒక్కరికి గ్రేడ్ ప్రమోషన్ రాలేదు.

**నోటీసులతో సరిపెడుతున్న కార్మిక శాఖ!**

ఆర్టీసియన్ల కు విద్యుత్ యాజమాన్యాలకు మధ్య ఒప్పందం చేసిన కార్మిక శాఖకు, మాకు మీ సమక్షంలో జరిగిన ఒప్పందం అమలు కావడం లేదని ఉద్యోగ సంఘాలు ఎన్నోసార్లు విన్నవించాయి. అడిగినప్పుడల్లా యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వడం అటునుండి సమస్య పరిష్కారించలేని అధికారి హాజరవ్వడం జరుగుతోంది. ఇలా ఎన్నో సార్లు జరగడం మూలంగానే అప్పట్లో ఆర్టీసియన్లు సమ్మెకు వెళ్లారు. ఇక్కడ కార్మిక శాఖ కూడా ప్రభుత్వం చెప్పినట్టే, యాజమాన్యం సైతం ప్రభుత్వ కనుసన్నులోనే నడవడం మూలంగా సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యింది.

**మొన్న ఆర్టీసీ.. నేడు ఆర్టీసియన్లా?**

తెలంగాణలో టీజీఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటన చేసింది. ఆపై రెండేళ్లు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తకపోవడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్లారు. ఆ సమ్మె ఉద్రిక్తతకు దారితీసి ఒక కార్మికుడు అసువులు బాయడంతో సర్కారు దిగొచ్చి హామీలు ఇచ్చింది. కానీ ఇప్పటికీ వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు సరికదా.. కొత్తగా కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలంటూ సరికొత్త రాగం అందుకుంది. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తే కార్మిక సంఘాల అవసరమే ఉండదని, కానీ ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చేలా లేదని ఆర్టీసీ కార్మికులకు ఇప్పటికే అర్థమైంది. ఇప్పుడు అదే పంథాలో విద్యుత్ ఆర్టీసియన్లను కూడా మోసం చేస్తున్నారని నేతలు మండిపడుతున్నారు.

**నిర్లక్ష్యం కొనసాగితే తిరుగుబాటు తప్పదా?**

ఆర్టీసియన్ల సమస్య పరిష్కారానికి యాజమాన్యాలు ఆసక్తి చూపుతున్నప్పటికీ, ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి మొండి వైఖరే ఈ జాప్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. 'అసలు ఆర్టీసియన్ల నియామక విధానమే తప్పు, అలాంటప్పుడు వాళ్లు రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చుకుంటారా?' అని సదరు అధికారి వ్యాఖ్యానించినట్లు సమాచారం. సమ్మె విరమణ సందర్భంగా వెంటనే పరిష్కరించాల్సిన కొన్ని డిమాండ్లు నెరవేర్చి ఉంటే ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేది, కానీ సదరు అధికారి ఏ ఒక్క హామీ నెరవేర్చడానికి వీల్లేదని పట్టుబట్టడం, ప్రభుత్వం కూడా ఆర్థిక ఇబ్బందుల నెపంతో ఆ అధికారి మాటల వైపే మొగ్గు చూపడంతో సమస్య జటిలమైంది. సర్కార్ తమను మోసం చేసిందని భావిస్తున్న 20 వేల మంది ఆర్టీసియన్లు.. ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే త్వరలోనే పెద్ద ఎత్తున తిరుగుబాటుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

టీజీ ఎస్పీడీసీఎల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలు పదోన్నతులు మరియు బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతులు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీపై బుధవారం టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాటాడుతూ.. ఎస్సీ, ఎస్టీ పదోన్నతుల విషయంలో అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కారించాలని కోరారు. విద్యుత్ శాఖలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. స్పందించిన టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పాటిల్ వివరణ ఇస్తూ సమస్య కోర్ట్ పరిధిలో ఉందని కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా రోస్టర్ విధానాన్ని పాటిస్తామన్నారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాల్సిన అవసరాన్ని కమిషన్ నొక్కిచెప్పింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఇన్ చార్జ్ విధానాలను కొనసాగించకుండా, హైకోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల ఫలితాలకు లోబడి, అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం క్రమబద్ధమైన పదోన్నతులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరింది. ఉద్యోగులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి యాజమాన్యం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, క్రమబద్ధమైన పదోన్నతుల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని యాజమాన్యం కమిషన్ కు తెలియజేసింది. అదేవిధంగా, సంస్థ భవిష్యత్ నియామక ప్రకటనల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని యాజమాన్యం హామీ ఇచ్చింది. టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం ఇచ్చిన స్పందన, హామీల పట్ల గౌరవ కమిషన్ సంతృప్తి వ్యక్తం చేసింది. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణ, రిజర్వేషన్ విధానాల అమలు విషయంలో సంస్థ ఇదే విధంగా తన కృషిని కొనసాగించాలని సూచించింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, కుర్రం నీలాదేవి, రేణిగుంట ప్రవీణ్ డైరెక్టర్ హెచ్ఆర్డీ చక్రపాణి, ఎస్సీ, ఎస్టీ విద్యుత్ శాఖ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

**మొదటి పేజీ తరువాయి**

ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ను సీఎం ప్రారంభించారు. స్కూల్లో డిజిటల్ క్లాస్రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్ బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమÖలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యÖనిఫామ్లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యÖనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విద్యా నమÖనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్లో విద్యాశాఖ కోసం రూ.8,500 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహలు పేద ప్రజల్లో ఉన్నాయని, ఆ నమ్మకాన్ని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. విద్యా కమిషన్ వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలను సందర్శించి రూపొందించిన నివేదిక ఆధారంగానే ఈ కొత్త విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన 'దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది' అనే భావనను స్ఫూర్తిగా తీసుకుని విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమÖల మార్పు సాధ్యమవుతుందని, అందుకే విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఆరుట్ల టీపీఎస్లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరారని సీఎం తెలిపారు. భారీగా దరఖాస్తులు రావడంతో అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ విజయానికి అక్కడి ఉపాధ్యాయుల కృషే కారణమని, వారు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తాను కూడా గ్రావిÖణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం గుర్తు చేసుకున్నారు. ఆరో తరగతి చదవడానికి రోజూ ఆరు కిలోవిÖటర్లు నడిచి వెళ్లేవాడినని చెప్పారు.

## బాయిబాట కార్యక్రమంలో కార్మికులతో ముఖాముఖి

**మొదటిపేజీ తరువాయి**

కార్మికులకు ఏ రాజకీయ పార్టీ నాయకులతోనైనా మాట్లాడే హక్కు ఉందని పేర్కొన్నారు. అయితే సింగరేణి యాజమాన్యం, పోలీసులు కలిసి ప్రతిపక్ష నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను వినకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు అవసరమైన భద్రతా పరికరాలు, ప్రాథమిక సౌకర్యాలు సరైన స్థాయిలో అందడం లేదని కవిత విమర్శించారు. గనుల్లో పనిచేసే కార్మికులకు నాణ్యమైన గ్లౌజులు, షూస్, యంత్రాలు అందించడం లేదని ఆరోపించారు. కనీస అవసరాలైన తాగునీరు, గాలి, భద్రతా ఏర్పాట్ల విషయంలో కూడా నిర్లక్ష్యం కనిపిస్తోందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన కవిత, తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే దిశగా ప్రభుత్వం పనిచేయాల్సి ఉండగా, బలహీనతను ప్రదర్శించే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సంపదను, హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సింగరేణి భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించాలని కవిత డిమాండ్ చేశారు. అదే సమయంలో

రాష్ట్ర ప్రభుత్వం అండర్ గ్రౌండ్ మైనింగ్ను ప్రోత్సహించాలని సూచించారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ కంటే అండర్ గ్రౌండ్ మైనింగ్ వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మూతపడుతున్న గనులను పునరుద్ధరించేందుకు చర్యలు అవసరమన్నారు. సింగరేణి కార్మికుల పిల్లల విద్య, ఉద్యోగ అవకాశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని కవిత కోరారు.

# కరెంటు లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత

- నేడు పలు కాలనీల్లో విద్యుత్ కోతలు

**అమీన్పూర్ జూన్ 17 సిరి న్యూస్**

అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని అమీన్పూర్ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11 కెవి, బంధం కొమ్ము ఫీడర్, ఉదయం 9:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ వెంకటరమణ తెలిపారు.ప్రధాన ఉద్దేశం వేసవి కాలం సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా విద్యుత్, లైన్లకు అడ్డుగా ఉన్న , చెట్ల కొమ్మలను నరకి వేసే పనులు చేపట్టనున్నారు అని తెలిపారు. బంధం కొమ్ము ఫీడర్ పరిధిలోని, బంధం కొమ్ము విలేజ్, శ్రీధం, గ్రీన్ విల్లాస్, సబ్ స్టేషన్ బ్యాక్ సైడ్, కృష్ణ బృందావని టీచర్స్ కాలనీ, మైత్రి వ్యాలీ, శుభం ఇన్ఫ్రా, మారుతి హిల్స్, హిల్టాప్ హిల్స్, పరిధిలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోనుంది. అని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు, అధికారులకు సహకరించాలని అన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

- పారిశుద్ధ్యం, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి.
- సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్..

**కొండాపూర్ జూన్ 17 ( సిరి న్యూస్ )**



గ్రామ సమగ్రాభివృద్ధే తన లక్ష్యమని సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గొల్లపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని విద్యా, వైద్యంతో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి వార్డును పారిశుద్ధ్యం, పచ్చదనంతో కలకలాడేలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రియాంక నర్సిములు,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్కూల్ బస్సుల తనిఖీలు

**తూప్రాన్ జూన్ 17 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ మండల పరిధిలోని ప్రైవేటు స్కూల్ లకు సంబంధించిన బస్సులను తూప్రాన్ ఎస్ఐ గంగరాజు సిబ్బందితో కలిసి స్కూల్ బస్సులను తనిఖీలు నిర్వహించారు బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్లు డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్సులు వాహనాల ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించి విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, బస్సులను సురక్షితంగా నడపాలని డ్రైవర్లకు సూచనలు ఇవ్వడం జరిగిందని ధూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు




# మంచినీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు వేగవంతం చేయాలి

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హన్మంత్ రెడ్డి..

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 17, (సిరి న్యూస్) :**

కుత్బుల్లాపూర్‌లో మంచినీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు వేగవంతం చేయాలని బుధవారం కొలన్ హన్మంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మంచినీటి సమస్యల పరిష్కారం కోసం ఆయన స్థానిక నాయకులతో కలిసి వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎండీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## సంపాదకీయం

# భౌగోళిక సవాళ్ల మధ్య 'జీ7' దిశానిర్దేశం !



ప్రపంచ ఆర్థిక, రాజకీయ ముఖచిత్రాన్ని శాసించే సంపన్న దేశాల కూటమి 'జీ7' వార్షిక సదస్సు ఈసారి ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపింది. ఫ్రాన్స్ ఆతిథ్యమిచ్చిన ఈ 52వ శిఖరాగ్ర సమావేశం.. ఒకవైపు పశ్చిమాసియా సంక్షోభం, మరోవైపు ఉక్రెయిన్-రష్యా యుద్ధం, పడిపోతున్న ప్రపంచ ఆర్థిక సమతూకాల నడుమ సాగింది. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన చారిత్రాత్మక శాంతి ఒప్పందం, గ్లోబల్ సప్లై చైన్ (సరఫరా వ్యవస్థ) పునర్నిర్మాణం వంటి అంశాలు ఈసారి సదస్సులో కేంద్ర బిందువులుగా మారాయి. భౌగోళిక ఉద్రిక్తతలను తగ్గించి, అంతర్జాతీయ స్థిరత్వాన్ని తీసుకురావడంలో ఈ వేదిక ఎంతవరకు విజయవంతమైందనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్త చర్చనీయాంశం. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి, పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణ కోసం తీసుకుంటున్న చర్యలపై కూటమి దేశాల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. అంతర్జాతీయ వాణిజ్య మార్గాలకు కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' పునరుద్ధరణ, సముద్ర మార్గాల్లో నావికుల రక్షణ వంటి అంశాలపై సభ్య దేశాలు ఉమ్మడి ప్రకటనలు విడుదల చేయడం ముదావహం. కేవలం రక్షణ రంగమే కాకుండా.. ఆర్థిక అసమతౌల్యాలను అరికట్టడం, పారిశ్రామిక సామర్థ్యాన్ని పెంచడం, ప్రపంచవ్యాప్త రుణ సంక్షోభాలను ఎదుర్కోవడానికి ప్రైవేట్ మూలధనాన్ని సమీకరించడంపై జీ7 నేతలు తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కొంత ఊరటనిచ్చే అంశాలు. అయితే, జీ7 సభ్యదేశం కాకపోయినప్పటికీ, ఈ సదస్సులో ప్రత్యేక ఆహ్వానితురాలిగా పాల్గొన్న భారతదేశం తనదైన ముద్ర వేసింది. వరుసగా ఏడోసారి ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు పెరుగుతున్న వ్యూహాత్మక ప్రాధాన్యతను చాటిచెప్పారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల) ప్రతినిధిగా.. పర్యావరణ సమతుల్యత, ఇంధన భద్రత, సుస్థిర అభివృద్ధిపై భారత్ బలమైన గళాన్ని వినిపించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల్లో భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోవడంపై అమెరికా అధ్యక్షుడి సమక్షంలోనే ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేయడం, సముద్ర వాణిజ్య భద్రతను గుర్తుచేయడం భారత్ దౌత్యపరమైన పరిణతికి నిదర్శనం. "ప్రపంచ సంక్షేమానికి వనరుల కొరత కంటే.. దేశాల మధ్య పరస్పర నమ్మకం లోపించడమే అతిపెద్ద సమస్య" అని మోదీ ఇచ్చిన సందేశం ఈ సదస్సుకే హైలైట్‌గా నిలిచింది. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఏ ఒక్క దేశపు భద్రత, శ్రేయస్సు కేవలం ఆ దేశ సరిహద్దులకే పరిమితం కాలేదనేది వాస్తవం. వాణిజ్యం, సాంకేతికతలను స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకుండా, పారదర్శక భాగస్వామ్యాలను నిర్మించుకోవాలన్న పిలుపును జీ7 దేశాలు ఆచరణలోకి తీసుకురావాలి.తీర్మానాలు, ఉమ్మడి ప్రకటనలు కాగితాలకే పరిమితం కాకుండా.. ఆచరణలోకి వచ్చినప్పుడే ఇటువంటి అంతర్జాతీయ సదస్సులకు నిజమైన సార్థకత చేకూరుతుంది. సంపన్న దేశాల ప్రయోజనాలతో పాటు, పేద మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక, సామాజిక ప్రగతిని కూడా పరిగణనలోకి తీసుకుని జీ7 కూటమి ముందడుగు వేయాలి. అప్పుడే మరింత సురక్షితమైన, సుస్థిరమైన నవ ప్రపంచ నిర్మాణం సాధ్యమవుతుంది.

# టీపీఎస్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయొద్దు

- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు.

**రామాయంపేట, జూన్ 17 (సిరి న్యూస్)**



ముఖ్యమంత్రుల "మానస పుత్రికల" పేరుతో ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పాఠశాలల పేరుతో కాలయాపన చేయడం మానుకొని, ప్రజల మానస పుత్రికలైన గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రాజెక్టు అమలు తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన టీపీఎస్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అయితే, ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ కేవలం ఒకే ఒక్క పాఠశాలను ప్రారంభించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. ఇదే వేగంతో వెళ్తే మిగిలిన 99 పాఠశాలల నిర్మాణానికి ఎంత కాలం పడుతుందో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవ పరిస్థితులను విస్మరించి భారీ ప్రకటనలు చేయడం వల్ల విద్యారంగానికి ఎలాంటి ఉపయోగం ఉండదని హితవు పలికారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా "మానస పుత్రిక" అంటూ కాళేశ్వరం ప్రాజెక్టును ఎంతో గొప్పగా ప్రచారం చేసిందని, నేడు ఆ ప్రాజెక్టు పరిస్థితి రాష్ట్ర ప్రజల కళ్లముందే ఉందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా అదే దారిలో టీపీఎస్ పాఠశాలలను తన మానస పుత్రికగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టడం సరైంది కాదన్నారు. 100 పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాల్లో ఒక పాఠశాల మాత్రమే ప్రారంభించడం ద్వారా ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఒక్కో టీపీఎస్ పాఠశాలకు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు చేసే బదులు, ఆ నిధులను మండలంలోని ప్రస్తుత ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి కేటాయిస్తే ప్రతి గ్రామ పాఠశాల, ఒక నాణ్యమైన విద్యా కేంద్రంగా మారుతుందని రాగి రాములు సూచించారు.గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ లు, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని, వాటిని గుర్తించి అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం కావాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం టీపీఎస్ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థులు కొత్తవారు కారని, ఇప్పటికే స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారే అక్కడ చేరుతున్నారని, దీనివల్ల గ్రామీణ పాఠశాలలు మరింత బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గతంలో ఏర్పాటు చేసిన అనేక గురుకుల పాఠశాలలు నేటికీ అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, వాటి కనీస సమస్యలను పరిష్కరించకుండా కొత్త ప్రయోగాలకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఇటీవల ప్రారంభించిన ప్రీ-ప్రైమరీ విభాగాల్లో పనిచేసే సిబ్బందికి నెలకు రూ.8,000, ఆయాలకు రూ.6,000 వేతనం ఇవ్వడం శోచనీయమన్న ఆయన, కనీస వేతనాల స్ఫూర్తికి అనుగుణంగా వారి వేతనాలను వెంటనే పెంచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మౌలిక వసతులు కల్పించి, పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఈ టీపీఎస్ విధానాన్ని పునఃపరిశీలించి, గ్రామీణ విద్యా వ్యవస్థ బలోపేతానికి తగిన నిధులు కేటాయించాలని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున రాగి రాములు డిమాండ్ చేశారు.

# అడ్డగోలుగా మాట్లాడితే నాలుక కోస్తాం

- కవ్వంపల్లి జోలికొస్తే ఖబడ్దార్ బాలకిషన్
- అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను హెచ్చరించిన కాంగ్రెస్ నేతలు

**నంగునూరు, జూన్ 17, (సిరి న్యూస్):**

అరేయ్ బిడ్డా రసమయి బాలకిషన్ అడ్డగోలుగా మాట్లాడితే నాలుక కోస్తాం జాగ్రత్త అంటూ నంగునూరు మండల ఏఎంసీ చైర్మెన్ దేవులపల్లి యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, కాంగ్రెస్ నాయకులు కాటం కిషన్ లు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను హెచ్చరించారు. నంగునూరులో బుధవారం వారు మాట్లాడుతూ మంగళవారం మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ మీటింగ్లో తమ డైనమిక్ లీడర్ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మెన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కమీషన్ల దొంగ రసమయి బాలకిషన్ తస్మాత్ జాగ్రత్త అంటూ ఫైర్ అయ్యారు. నోరు ఉంది కదా అని అడ్డగోలుగా మాట్లాడితే నాలుక కోస్తాం జాగ్రత్త బిడ్డా అని హెచ్చరించారు. కవ్వంపల్లి సత్యనారాయణపై, కాంగ్రెస్ పార్టీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, చూస్తూ ఊరుకోబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలు మీరు పాలనను గాలికొదిలేసి ఫాంహౌస్ లు కట్టుకొని అందులో పండుకొని ఎంజాయ్ చేస్తేనే కదా మానకొండూరు నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని గెంటేసి మా నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణని గెలిపిం చారని గుర్తుచేశారు. కాంట్రాక్టులకు, కమిషన్లకు కక్కుర్తి పడి కట్టిన ఒక్క కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టుని పట్టుకొని అగ్గిపెట్టె హరీష్ రావు, నేను ప్రాజెక్టు కట్టినా అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎస్ఆర్ఎస్పి, కరీంనగర్, నాగార్జున సాగర్, దేవాదుల, శ్రీశైలం, డిండి, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిలసాగర్ ఇలాంటి ప్రాజెక్టులు మీ అయ్య కట్టాడా అని నీలదీశారు. గత 60 సంవత్సరాల కాలం నుండి తెలంగాణను అభివృద్ధి చేసింది కాంగ్రెస్సే అని, ఇప్పుడు చేసేది కూడా కాంగ్రెస్సే గుర్తు పెట్టుకో కమీషన్ల రసమయి అంటూ చురకలంటించారు. తెలంగాణ రాష్ట్ర కళాకారుల సాంస్కృతిక శాఖ చైర్మెన్ గా 500 పోస్టులు అమ్ముకున్న దద్దమ్మవు నువ్వు కదా.. సిగ్గులేని రసమయి.. నువ్వు నియోజక వర్గంలో పీకి కట్టలు కట్టింది ఏం లేకనే కదా నిన్ను బండకేసి కొట్టి మా డైనమిక్ లీడర్ ఎల్లప్పుడు ప్రజలకు అందుబా టులో ఉంటూ వారు కష్టం రాగానే నేను ఉన్నానంటూ నిత్యం ప్రజలతో మమేకమై అందుబాటులో ఉంటున్నారని కాబట్టే మా నాయకున్ని గెలిపించారని చెప్పారు. ఇంకా పది సంవత్సరాలు అయినా మీ బీఆర్ఎస్ తెలంగాణలో అధికారంలోకి రాదని, మీ పతనం ఎప్పుడో మా నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో అంతమయిపోయిందని, ప్రజాపాలనను ప్రజలు అశీర్వదిస్తున్నారని అన్నారు. అందుకే మీకు ఎంపీ ఎలక్షన్స్ లో గుండుసున్నా ఇచ్చారన్నారు. సర్పంచ్ ఎలక్షన్లో, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పత్తా లేకుండా పోయారని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్స్ లో కూడా మీకు వచ్చేది గుండుసున్ననే మిస్టర్ రసమయి బాలకిషన్, ఇకనైనా అడ్డగోలుగా మాట్లాడడం బంజేసుకో, లేదంటే నిన్ను ఉరికించుకుంటూ కొట్టే రోజులు వస్తాయని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడకం తగ్గించాలి

**తూప్రాన్, జూన్ 17, (సిరి న్యూస్):**

మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తెలిపారు. మండలంలోని గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి కె దేవకుమార్ హాజరై రైతులకు ప్రకృతి వ్యవసాయం, యూరియా ఆన్ లైన్ బుకింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి, దానిని ఎలా పెంచుకోవాలో వివరించారు. రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం,

# అభివృద్ధికి ఎమ్మెల్యే గ్రీన్ సిగ్నల్

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## జిఎంఆర్ కాలనీ పర్యటనలో ఎమ్మెల్యే



**జిన్నారం జూన్ 17 సిరి న్యూస్**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని త్వరలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. బుధవారం ఉదయం కాజు పల్లి పరిధిలోని జిఎంఆర్ కాలనీ జర్నలిస్టు కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సర్వే నంబర్ 181 లో ప్రజల సౌకర్యార్థం గుడి, మసీదు, చర్చి, స్మశాన వాటిక, అంగన్వాడి ,చాట్ పూజ ఘాట్, క్రీడా మైదానం, ప్రాథమిక పాఠశాల నిర్మాణాలకు త్వరలో స్థలాలు కేటాయించి భవనం నిర్మాణాల పనులు ప్రారంభి స్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టు కాలనీలో సీసీ రోడ్డు అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ, తాసిల్దార్, మాజీ జడ్పిటిసి బాల్రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం భవన మండపం!

## 36 లక్షల సొంత నిధులతో

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జిన్నారం జూన్ 17 సిరి న్యూస్**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని తాంబేలు గుట్టపై కొలువుదీరిన మరకత శివలింగ స్వామి దేవాలయం ఆవరణలో గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం సొంత నిధులతో భావన నిర్మాణ మండపం కు మున్సిపల్ పాలకవర్గం తో కలిసి ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయాల నిర్మాణాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, శివాలయ చైర్మన్ బుక్క శ్రీకాంత్, కౌన్సిలర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో అడ్మిషన్లు ప్రారంభం

## స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభం

## కొత్త కోర్సులకు ఆహ్వానం

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 17, (సిరి న్యూస్):**

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ యూనివర్సిటీలో 2026-27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని విశ్వవిద్యాలయ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు తెలిపారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో భాగంగా గీతం తన విద్యా విస్తరణలో మరో కీలక అడుగు వేస్తూ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు.ఈ విద్యా సంవత్సరంలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద నాలుగేళ్ల బీఏ-బీఈడ్, బీఎస్సీ-బీఈడ్ కోర్సులతో పాటు బీబీఏ (ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్), బీఎస్సీ మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంటెక్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎం.ఫార్మా (ఇండస్ట్రియల్ ఫార్మసీ) తదితర కొత్త కోర్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.గీతం అడ్మిషన్లు గాట్-2026తో పాటు టీజీ/ఏపీ ఈఏపీసెట్, ఎన్‌సెట్, నాటా, జేఈఈ, సీయూఈటీ, క్యాట్ తదితర జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల ఆధారంగా జరుగుతాయని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, వసతి, భోజన సదుపాయాలపై వంద శాతం వరకు స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.గాట్-2026 ప్రవేశ పరీక్ష జూన్ 28న దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు, దరఖాస్తుల సమర్పణకు జూన్ 26 చివరి తేదీ అని వెల్లడించారు.విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ, వ్యవస్థాపకత, టీచర్ ఎడ్యుకేషన్ తదితర అభివృద్ధి చెందుతున్న రంగాల్లో కోర్సులను రూపొందించినట్లు ప్రొఫెసర్ డి.ఎస్. రావు తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభం, కొత్త కోర్సుల ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఉద్యోగిగా చేసిన సేవలే గుర్తుండిపోతాయి

- జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.పాండు
- పీఆర్‌టీయు ఆధ్వర్యంలో హెచ్ఎం చెన్నయ్యకు సన్మానం

**జోగిపేట, జూన్ 17, (సిరి న్యూస్:)**



ఉద్యోగులకు పదవీవిరమణలు తప్పవని, పనిచే సిన కాలంలో చేసిన సేవలో గుర్తింపు నిస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.పాండు అన్నారు. బుధవారం అందోలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.చెన్నయ్య పదవీవిరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాలులో పీఆర్‌టీయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు ఎ.మాణయ్య అధ్యక్షత వహించారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యాబోధనతోనే సమాజంలో విద్యార్థులు భావి పౌరులుగా ఎదుగుతారని ఆయన ప్రసంగిస్తూ 39 ఏళ్ల పాటు ఉపాధ్యాయుడిగా అంకిత బావంతో చెన్నయ్య సేవలను అందించారన్నారు. మండలంలో ఉపాధ్యాయులు పనిచేస్తున్న తీరును ఆయన అభినందించారు. తాను ఆర్డీఓగా పనిచేసిన సమయంలో వారి సేవలను దగ్గరుండి పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షుడు ఎ.మాణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా చెన్నయ్య అందించిన సేవలు మరవలేనివని, తమ పిల్లలను కూడా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర గొప్పదన్నారు. పీఆర్‌టీయు తరపున పదవీ విరమణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం పీఆర్‌టీయు ఆధ్వర్యంలో గజమాలతో చెన్నయ్యను సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.చిట్టిబాబు, జిల్లా పీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు, ఎంఈఓ కృష్ణ, పీఆర్‌టీయు అర్బన్ అధ్యక్షుడు నరోత్తం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.అనీల్ కుమార్, మంజ్యానాయక్, మోహన్‌రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్, పీఆర్‌టీయు రూరల్ శాఖ కార్యదర్శి మాయాచారి, హెచ్ఎం నరేష్ కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అంగన్వాడీలుల, ప్రాథమిక పాఠశాల బలోపేతం కావాలి

- అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాతాన్ని పెంచాలని
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**నర్సాపూర్ జూన్ 17, (సిరి న్యూస్):**





అంగన్వాడీ కేంద్రాలు,ప్రాథమిక పాఠశాలలు బలోపేతము పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాతాన్ని పెంచాలని బుధవారం మండలంలోని రెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రాలను ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు కేంద్రంలోనీ చిన్నారులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలలు మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అంగన్వాడిలలో , ప్రీ స్కూల్స్,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు,త్రాగునీరు, టాయిలెట్స్,విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని, తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ,ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండాలని. అంగన్వాడి టీచర్లు , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థుల వయస్సును బట్టి అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలో నమోదు చేయించాలని. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ పుస్తకాలు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు,డిఆర్డిఓ ,డిడబ్ల్యూఓ,.. జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి , ఎంఈఓ తారా సింగ్ సర్పంచ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లకుంట సుందరీకరణ పనులకు శ్రీకారం

- హెటెరో సీఎస్ఆర్ నిధులతో పనులకు శంకుస్థాపన
- శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

**గుమ్మడిదల, జూన్ 17 (సిరి న్యూస్):**

నల్లకుంట చెరువు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సుందరీకరణ పనులను చేపడుతున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో ఉన్న నల్లకుంట చెరువు సుందరీకరణ పనులకు హెటెరో పరిశ్రమ సీఎస్ఆర్ నిధులతో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ లు, గ్రామ నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నల్లకుంట చెరువు పరిసరాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. చెరువు పరిసర ప్రాంతాలను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతో వినోదానికి అనువుగా ఉండే విధంగా తీర్చి దిద్దనున్నట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ సౌందర్యాన్ని పెంపొందించే విధంగా ఈ పనులు చేపడుతున్నామని, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామానికి కొత్త రూపు తీసుకురావడమే లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని, పరిశ్రమల సీఎస్ఆర్ నిధులను గ్రామాభివృద్ధికి సమర్థవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్న ఆయన, హెటెరో సంస్థ సహకారంతో చేపడుతున్న ఈ పనులు పూర్తయిన అనంతరం నల్లకుంట ప్రాంతం గ్రామ ప్రజలకు ఆకర్షణీయ



కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అభిషెట్టి రాజశేఖర్, నర్సంపల్లి రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, హెటెరో పరిశ్రమ ప్రతినిధులు బీవీ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంజూరైన పనులు వెంటనే ప్రారంభించాలి..

- అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన
- వర్షా కాలానికి ముందే పెండింగ్ పనులు పూర్తి చేయాలని సూచన

**రామచంద్రపురం, జూన్ 17, (సిరి న్యూస్):**



రామచంద్రపురం డివిజన్‌లో గతంలో మంజూరైన పలు అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంపై తాజాగా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మంగళవారం జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్యలు ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆయన ఆదేశించారు.దీంతో బుధవారం ఇంజనీరింగ్ విభాగ ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ సురేష్, డీఈ వెంకటరమణ, ఏఈ శివకుమార్‌లతో కలిసి బూరుగడ్డ పుష్పనగేష్ డివిజన్‌లోని శ్రీ సాయినగర్ కాలనీ, మయూరి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. గతంలో మంజూరైన పలు అభివృద్ధి పనులు వివిధ కారణాలతో నిలిచిపోయాయని, శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల పనులు ముందుకు సాగడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేయాలని పుష్పనగేష్ కోరారు. పనుల ఆలస్యం కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా డ్రైనేజీ, రోడ్లు, ఇతర మౌలిక వసతుల పనులు వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇప్పటికే మంజూరైన పనులు మరింత ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. సమస్యలను పరిశీలించిన అధికారులు సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది

# ఆదర్శ్ రెడ్డిని కలిసిన పాస్టర్స్ నూతన కమిటీ

- సహకారం అందించాలని వినతి
- నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రపురం, జూన్ 17, (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గ పాస్టర్స్ అండ్ ఎవాంజలిస్ట్స్ నూతన కమిటీ సభ్యులు బుధవారం పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పరిచయం చేసి, భవిష్యత్ కార్యక్రమాల వివరాలను ఆయనకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవ, ఆ ధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలని ఆ కాంక్షించారు. కమిటీ చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అ ందిస్తాన ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన



ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా పాస్టర్ సుందర్ రాజ్ (అధ్యక్షుడు), పాస్టర్ దానియేలు (ఉపాధ్యక్షుడు), పాస్టర్ అమృత్ రావు (ప్రధాన కార్యదర్శి), పాస్టర్ జైరాజ్ (కోశాధికారి), పాస్టర్ సుధీర్ (సంయుక్త కార్యదర్శి), ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పాస్టర్ వసంతరావు, పాస్టర్ దేవిడ్‌లు కొనసాగనున్నట్లు తెలిపారు.

# మత్తుకు దూరం భవితకు గమ్యం

- డ్రగ్స్ రహిత సమాజం మన అందరి బాధ్యత
- డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడదాం
- ఎమ్మెల్యే పిలుపు
- జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



**జిన్నారం జూన్ 17 సిరి న్యూస్**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి చదువుతోపాటు మంచి విలువలను అలవర్చుకొని తల్లిదండ్రుల పేరును గురువుల పేరును నిలబెట్టి మంచి ఉద్యోగ అవకాశాలు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాల స్థాయి నుంచి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. దేశానికి వెన్నెముక లాంటి యువత మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు. క్షణికానందం కోసం డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉన్నతమైన లక్ష్యాల వైపు భవితకు గమ్యం అడుగులు వేయాలని ఆయన పిలుపు నిచ్చారు. డ్రగ్స్ పెడ్లార్లపై ఉక్కు పాదం నియోజకవర్గంలో మత్తు పదార్థాల సరఫరా చేసే ముఠాలపై విక్రయితులపై కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. యువతను తప్పుదోవ పట్టించే ఎంతటి వారైనా సరే రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా జైలుకు పంపుతామని స్పష్టం చేశారు. స్కూలు కాలేజీల పరిసరాలు అనుమానాస్పద కదలికలపై నిగా ఉంచేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక బృందాలను యాంటీ డ్రగ్ స్పాట్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతి విద్యా సంస్థలు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలపై క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర కీలకం పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలని ఆయన సూచించారు. స్నేహితుల ముసుగులో మత్తును అలవాటు చేసే వారి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండేలా ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్దన్ ముదిరాజ్, వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కళింగ కృష్ణకుమార్, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి






- అధిక నేరాలు, ప్రమాదాలు జరిగే స్థలాలు 'బ్లాక్‌స్పాట్‌లే'
- హెల్మెట్ ధరించని సిబ్బందిని విధులకు అనుమతించొద్దు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- జోగిపేట, వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల అకస్మిక తనిఖీ

**జోగిపేట జూన్ 17, (సిరి న్యూస్):**

పోలీసు సిబ్బంది విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేయాలని స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చే వారికి మర్యాద ఇవ్వాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. బుధవారం జోగిపేట, వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లను ఆయన అకస్మీకంగా తనిఖీ చేశారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచిస్తూ, హెల్మెట్ ధరించని సిబ్బందిని విధుల్లోకి అనుమతించకూడదని ఆదేశించారు. ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పెండింగ్ కేసులను, నేరస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లలోని రికార్డులను పరిశీలించి, పరిసరాలలో మొక్కలను నాటారు. అత్యధికంగా నేరాలు, రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించాలని బ వట్‌పల్లి పోలీస్ స్టేషన్ భవనానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహనను పెంపొందిచుకుంటే నేరాల నియంత్రణను సమర్థవంతంగా చేదించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. సీసీటీఎన్ఎస్–2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించాలన్నారు. స్టేషన్‌లో రికార్డు పార్టు1 నుంచి 5 వరకు ఏలాంటి పెండింగ్ లేకుండా సీసీటీ ఎన్ఎస్–2.0లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే చేదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పగలు–రాత్రి వేళల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా నడుచుకొవాలని, వారి సమస్యను పరిష్కరిస్తామన్న భరోసాను కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉండాలన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమోరాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహనను పెంచాలన్నారు. దాబాలు, హోటళ్లు, పెట్రోల్ బంక్‌ల వద్ద సీసీ కెమోరాలను ఏర్పాటు చేసుకునేలా యజమానులకు సూచించాలన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చునని అన్నారు. పోలీస్ స్టేషన్‌ల పనితీరుపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. సంగారెడ్డిడ డీఎస్పీ సత్యయ్య గౌడ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, వట్‌పల్లి ఎస్ఐ శ్రీహరి, జోగిపేట్ ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

# జూన్ 23,24న శ్రీ గురుపీఠం లో ఘనంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు !!!

- శ్రీ గురు పీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు !!!
- హిమాలయ గురువులతో ప్రత్యేక పూజలు !!

**శివంపేట్ జూన్ 17(సిరి న్యూస్ )**





అనతి కాలంలోనే భర్తలతో విశేష పూజలు అందుకుంటూ, భక్తుల యొక్క కొంగు బంగారంగా వీరాజీల్లు తూ ఇక్కడికి వచ్చే భక్తుల మనోవాంఛలు నెరవేర్చే కోనెలగా కేవలం సంవత్సర కాలంలో శ్రీ గురుపీఠం ప్రత్యేక గుర్తింపు పొందింది అనీ చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో కొలువైన శ్రీ గురుఫిఠంలో శ్రీదత్తాత్రేయ పంచాయతనం గురుపరంపర పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవతామూర్తుల విగ్రహ, యంత్ర ప్రతిష్ట జరుపుకొని సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా, ఈ నెల 23న మంగళవారం, 24న బుధవారం రోజులల్లో శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా, వైభవోపేతం వేడుకలు నిర్వహించనున్నట్లు అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రముఖ యజుర్వేద వేద పండి తులు, శ్రీ గురుపీఠం ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల వామన శర్మ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీ గురుఫిఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 23 మంగళవారం సవమి రోజున ఉదయం 9 గంటలకు కార్యక్రమ సంకల్పం మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విపృవరణం, పంచగవ్య ప్రాశన, సవగ్రహ మఖము, వాస్తు మండల ప్రతిష్ట, ప్రధాన దేవతా మండల సర్వతో భద్ర మండల స్థాపన. ఇదే రోజున మధ్యాహ్నం 3 గంటల నుండి నవగ్రహ, వాస్తు, మండల దత్తాత్రేయ సాయి బాబా మూలమంత్ర హోమము, సర్వతో భద్ర మండల హోమాలు, సాయంత్రం 6 గంటలకు ప్రదోష మహా పూజ "విశేష హారతి" 'మంత్ర పుష్పము' భక్తులకు తీర్థప్రసాద వితరణజరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ నెల 24 బుధవారం దశిమి రోజున ఉదయం 8 గంటల నుండి మూల దేవతా మూర్తులకు విశేష ఫల పంచామృత అభిషేకం గంగా, గోదావరి జలాలతో విశేష వేద సూక్తములతో మహ అభిషేకం పూజ 12 గంటల 30 నిమిషాలకు హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ కరడమలములతో మహా పూర్ణాహుతి, విశేష హారతి మంత్రపుష్పం ఆతరువాత భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం, ఆ తదుపరి భక్తులకు అన్నదానం, అలాగే హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీటీ 'పాదపూజ, భక్తులకు గురు సందేశం. పరమ గురువుల ఆశీస్సులు అందజేయబడతాయని శర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగాని శివకుమార్ గౌడ్, అర్చకులు శాస్త్రుల శ్రీహర్షకర్మ, నటరాజ శర్మలతోపాటు శ్రీ గురుఫిఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని రమాదేవి, జిన్నారం పెద్దగౌని సూర్యకుమార్ గౌడ్, ఎల్లమ్మగూడెం రమణ గౌడ్, జీ. శ్రీనివాస్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్, మారేళ్ళ మోహన్ రావు, ఇతర ట్రస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జేపీ కాలనీలో జోనల్ కమిషనర్ పర్యటన

## 'వన్ వార్డు – ఎవరీ డే'లో సమస్యల పరిశీలన అధికారులకు పలు ఆదేశాలు



**రామచంద్రపురం (పటాన్‌చెరు), జూన్ 17, (సిరి న్యూస్):**

జీహెచ్ఎంసీ పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని జేపీ కాలనీలో బుధవారం నిర్వహించిన 'వన్ వార్డు – ఎవరీ డే' కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి పాల్గొని వార్డులో పర్యటించారు. కాలనీలోని పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.వార్డులో నెలకొన్న సమస్యలను స్థానికులతో మాట్లాడి తెలుసుకున్న అధికారులు, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ చేపట్టిన 'వన్ వార్డు – ఎవరీ డే' కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కరించే చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ కేంద్రంలో రైతులకు వడ్ల బస్తాల పంపిణీ!

## పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి!!




**శివంపేట్ జూన్ 17 ( సిరి న్యూస్ )**

శివంపేట్ మండలంలోని పీఏసీఎస్ కేంద్రంలో చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ ఎన్ ఆర్ -15048, జేజిఎల్ -27356 రకాల వడ్ల విత్తన బస్తాలను రైతులకు రూ. 1,020 ధరకు పంపిణీ చేశారు. నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు, రైతులు, పీఏసీఎస్ సీఈవో గొల్ల మధు, సిబ్బంది మహేష్ గౌడ్ కుమ్మరి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో ఘనంగా అయ్యప్ప స్వామి రజతోత్సవ వేడుకలు

## ఆలయ అభివృద్ధికి రూ.2.11 లక్షల విరాళం అందజేసిన కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి



**మెదక్ జూన్ 17 : సిరి న్యూస్**

మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న రజతోత్సవ వేడుకలు బుధవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.రజతోత్సవ మహోత్సవాల సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.2 లక్షల 11 వేల నగదు విరాళాన్ని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వైద్యరాజు పంతులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు అక్కిరెడ్డి కృష్ణారెడ్డి, మాణిక్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్‌కుమార్, దీపక్ కుమార్, కాజా సోయల్ మొహొద్దీన్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సాంగు స్వామి, చంద్రమోహన్ గౌడ్, మాయ మల్లేశం, జగదీష్, ఇందాద్, సాయి, ఇస్మాయిల్, గంజి నవీన్, ప్రసాద్, కిరణ్ గౌడ్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# గురక సమస్య సతాయిస్తోందా.... ఇలా ట్రై చేయండి..

గురక.. ఇది మన కన్నా మన పక్కన ఉండే వారికి పెద్ద సమస్యలా ఉంటుంది. వారు నిద్ర లేక చాలా సతమవుతుంటారు. పక్క వారి తలనొప్పిలా మారినందుకు ప్రతిరోజూ మనం కూడా చాలా షేమ్‌గా ఫీలవుతుంటాం.ఈ సమస్య నుంచి బయటపడాలని ఎంత ప్రయత్నించినా ఫలితం ఉండకుండా పోతుంది. అయితే గురక సమస్యకు అనేక కారణాలు ఉంటాయని వైద్యులు చెప్తున్నారు. అదే విధంగా గురక సమస్య నుంచి బయటపడటానికి కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుందని, ఈ సమస్య సమసిపోతుందని వైద్యులు వివరిస్తున్నారు. ప్రారంభ దశలో గురక సమస్యకు ఊబకాయం, ముక్కు, గొంతు కండరాలు బలహీనపడటం, జలుబు, ధూమపానం, శ్వాస సమస్యలు, ఊపిరితిత్తులలో సరైన స్థాయిల్లో ఆక్సిజన్ లేకపోవడం, సైనస్ సమస్యలు వంటికి కారణమవుతుంటాయి.ఈ గురక సమస్య బాధితుల నిద్రకు ఎటువంటి అంతరాయం కలిగించకపోయినప్పటికీ పక్క వారికి మాత్రం నిద్ర లేకుండా చేస్తుంటుంది. దీని వల్ల మనకేమో కానీ పక్కన ఉండేవారికి నిద్రలేమి సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్యులు అంటున్నారు. అయితే కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా గురక సమస్య నుంచి బయటపడొచ్చని వైద్యులు అంటున్నారు. కాగా.. గురక సమస్యకు ఎంత త్వరగా వైద్యం ప్రారంభించుకుంటే అంత త్వరగా సమసిపోతుందని, బాగా ముదిరిపోయిన తర్వాత చిట్కాలను వాడటం, వైద్యులను సంప్రదించడం చేసినా.. అంతే ఆలస్యంగా సమస్య తగ్గుతుందని అంటున్నారు నిపుణులు. మరి ఇంతకీ ఆ చిట్కాలు ఏంటో తెలుసుకుందాం..

**దాల్చిన చెక్క:**
గోరువెచ్చని నీరు ఒక గ్లాసుడు తీసుకోవాలి. అందులో దాల్చిన చెక్క పొడిని ఒకటి రెండు చెంచాలు వేసి బాగా కలుపుకోవాలి. ఆ నీటిని చిన్నగా తాగాలి. ఇలా తరచూ చేస్తూ ఉండటం ద్వారా గురక సమస్య నుంచి ఉపశమనం పొందొచ్చని నిపుణులు అంటున్నారు.





**వెల్లుల్లి:**
చిన్నుల్లిపాయలతో కూడా గురక సమస్య నుంచి బటయపడొచ్చని వైద్యులు అంటున్నారు. ప్రతి రోజూ పడుకునే ముందు ఒక వెల్లుల్లి రెబ్బను గోరువెచ్చని నీటితో తీసుకోవాలి. ఇలా చేయడం ద్వారా గురక సమస్య సమసిపోతుందని వైద్యులు వివరిస్తున్నారు.

**పుదీనా:**
నాలుగైదు పుదినా ఆకులు తీసుకోవాలి. వాటిని ఒక గ్లాసుడు నీళ్లలో వేసి ఆ నీటిని బాగా మరిగించాలి. సగం మేరా నీరు ఆవిరైన తర్వాత.. ఆ నీటిని గ్లాసులో పోసుకుని గోరువెచ్చగా ఉన్న సమయంలో తాగేయాలి. ఇతా ప్రతి రోజూ చేయడం ద్వారా గురక సమస్య తగ్గుతుంది.





**ఆలివ్ ఆయిల్:**
శ్వాస సంబంధిత కారణాల వల్ల గురక వచ్చే వారికి ఆలివ్ ఆయిల్ దివ్యౌషధంలా పనిచేస్తుంది. ఆలివ్ ఆయిల్‌తో ముక్కును మర్దన చేయడం ద్వారా.. శ్వాస సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అందులో భాగంగానే గురక సమస్య కూడా సమసతిపోతుందని వైద్యులు అంటున్నారు. అదే విధంగా ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒక్కో ముక్కులో రెండు నుంచి నాలుగు చుక్కల ఆలివ్ ఆయిల్‌ను వేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కూడా గురక సమస్య క్రమంగా మాయమవుతుంది.

**నెయ్యి:**
గురక సమస్యకు దేశీ నెయ్యి వాడటం కూడా అద్భుత ఫలితాలను కనబరుస్తుంది. ఇందుకోసం దేశీ నెయ్యిని కొద్దిగా వేడి చేసుకోవాలి. అది చల్లారిన తర్వాత ఆ నెచ్చిని ముక్కులో వేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా గురక సమస్య దూరమవుతుందని నిపుణులు వివరిస్తున్నారు.





**పసుపు:**
పసుపు అనేక వ్యాధుల నుంచి మనల్ని కాపాడుతుంది. మన రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఇది కీలకంగా పనిచేస్తుంది. యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు అధికంగా ఉన్న పసుపుతో గురక సమస్యను కూడా దూరం చేయొచ్చని వైద్యులు అంటున్నారు. ప్రతి రోజూ పడుకునే ముందు వేడి పాలలో ఒక చెంచా పసుపును కలుపుకుని తాగాలి. పాలు లేకపోతే.. గోరువెచ్చని నీటిలో అయినా పసుపు వేసుకుని తాగడం ద్వారా గురక సమస్యను తగ్గించుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ చిట్కాలు పాటించినా గురక సమస్య తగ్గకపోతే.. వైద్యులను సంప్రదించడం మంచాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదే విధంగా గురకే కదా అని తేలికగా తీసుకోవద్దని, ఈ సమస్య పెరిగితే అనేక ఇతర సమస్యలకు కూడా దారి తీస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.



# పొడవాటి జుట్టు కావాలంటే ఇవి చేయాల్సిందే..!



పొడవాటి జుట్టు కావాలన్నది ప్రతి అమ్మాయికి ఉండే కల. కొందరికి చిన్నప్పటి నుంచే వత్తైన పొడవాటి జుట్టు ఉంటే మరికొందరు దీని కోసం చేయని ప్రయత్నాలు ఉండవు. అనేక రకాల క్రీమ్‌లు, హెయిర్ ఆయిల్స్, బ్యూటీ ప్రొడక్ట్స్ వంటివి వాడుతుంటారు. కానీ ఫలితం ఉండదు. పైగా కొన్నికొన్ని సందర్భాల్లో జుట్టు పెరగడానికి పైగా.. రాలడం మొదలవుతుంది. అంతేకాకుండా జుట్టు ఉన్నదానికన్నా పల్చబడిపోయి.. చిట్లి పోయి.. అత్యంత దారుణంగా తయారవుతుంది. అయితే జుట్టు బాగా పెరగాలంటే రకరకాల ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ వాడాల్సిన అవసరం లేదంటున్నారు వైద్యులు. అసలు జుట్టు రాలడానికి, అనారోగ్యంగా తయారవడానికి ప్రధాన కారణం దుమ్ము, ధూళి, పోషకాలు లేని ఆహారమేనని చెప్తున్నారు నిపుణులు. వీటిని సరిచేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జుట్టు పెరుగుతుందనేది వైద్యులు చెప్తున్నమాట. అంతేకాకుండా కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా పొడవైన జుట్టును పొందొచ్చని నిపుణులు అంటున్నారు. సాధారణంగానే బ్యూటీ ప్రొడక్ట్‌స్‌లో ఉండే రకరకాల కెమికల్స్ మంచి చేయాల్సింది పోగా చెడు చేసే అవకాశాలు ఉన్నాయని, ఏదైన కెమికల్ వికటిస్తే అనేక సమస్యలకు కారణమవుతుందని అంటున్నారు. కొన్ని హోం మేడ్ సీరమ్‌స్‌ను వాడటం ద్వారా వత్తైన, పొడవాటి జుట్టును పొందొచ్చట. మరి ఆ సీరమ్స్ ఏంటో ఒకసారి చూద్దామా..

**కావాల్సిన పదార్థాలు :**
కరివేపాకు, బ్లాక్ సీడ్స్, మెంతులు, కలబంద, ఉల్లిపాయ, ఆవనూనె

**తయారు చేసుకునే విధానం..**
ఒక పాత్ర తీసుకుని అందులో కరివేపాకు, బ్లాక్ సీడ్, కలబంద, మెంతులు, ఉల్లిపాయ ముక్కలు, ఒక కప్పు ఆవ నూనె వేసి స్టవ్ మీద పెట్టాలి. మంట తక్కువలో పెట్టి అరగంట పాటు మరిగించాలి. ఆ తర్వాత స్టవ్ అఫ్ చేసి నూనెను ఆరనివ్వాలి. ఆ నూనెను గాజు సీసాలోకి వడకట్టుకుని నిల్వ చేసుకోవాలి. ఈ హెయిర్ ఆయిల్‌ను జుట్టు కుదుళ్లకు పట్టేలా మర్దనా చేస్తూ పట్టించాలి. ఒక గంట తర్వాత సాధారణ షాంపూతో తలస్నానం చెసేయాలి. ఇలా ప్రతిరోజు చేస్తే మంచి ఫలితం ఉంటుంది. జుట్టు పొడవుగా పెరిగేందుకు ఈ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉపయోగించే పదార్థాలన్ని జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. వీటిలో ఉండే పోషకాలు జుట్టుతో పాటు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

**కావాల్సిన పదార్థాలు:**
కొబ్బరి నూనె, ఉసిరికాయలు, కరివేపాకు, మెంతులు, అవిసెగింజలు, బ్లాక్ సీడ్స్, మందార పువ్వులు.

**తయారు చేసుకునే విధానం:**
కొబ్బరి నూనెను ఒక పాత్రలో వేసుకుని స్టవ్ పెట్టి వేడి చేయాలి. అందులో ఫ్లాక్ సీడ్స్, ఉసిరి ముక్కలు, మెంతులు, కరివేపాకు, అవిసెగింజలు, బ్లాక్ సీడ్స్, మందార పువ్వులు అన్నీ వేసి బాగా మరిగించాలి. ఒక 20 నిమిషాల తర్వాత స్టవ్ ఆఫ్ చేసి ఆ నూనెను చల్లార్చాలి. ఈ నూనె నెల రోజుల పాటు నిల్వ ఉంటుంది. ఈ నూనెను ప్రతిరోజు జుట్టు చివర్ల వరకు అప్లై చేయండి. దీన్ని గంట ముందు జుట్టుకు పెట్టుకుని ఆ తర్వాత తలస్నానం చేయొచ్చు. కొద్ది రోజుల్లోనే ఈ నూనె మంచి ఫలితాన్నిస్తుంది. ఈ నూనెను తరచుగా వాడితే జుట్టు పొడవుగా, వత్తుగా పెరుగుతుంది. చుండ్రు సమస్యలు కూడా తొలగిపోతాయి.



# భారత్-ఏకు 319 పరుగుల భారీ స్కోరు

**దంబుల్లా, జూన్ 17 :** శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్-ఏతో జరిగిన కీలక మ్యాచ్‌లో భారత్-ఏ జట్టు భారీ స్కోరు నమోదు చేసింది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 319 పరుగులు సాధించింది. సిరీస్‌లో నిలవాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో భారత బ్యాటర్లు సమిష్టిగా రాణించి జట్టుకు బలమైన స్కోరు అందించారు. అయితే యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి భారీ ఇన్నింగ్స్ ఆడడంలో విఫలమయ్యాడు. దూకుడుగా ఆడిన అతడు 28 బంతుల్లో 38 పరుగులు చేసి క్యాచ్ అవుట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్యా, సూర్యవంశీ తొలి వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు శుభారంభం అందించారు. అనంతరం ఆర్యా 58 పరుగులు చేసి అర్ధ సెంచరీ నమోదు చేశాడు. మధ్యవరుసలో కెప్టెన్ తిలక్ వర్మ, కుమార్ కుషాగ్ర అద్భుతంగా రాణించారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 104 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును బలమైన స్థితిలో నిలిపారు. తిలక్ వర్మ 59 పరుగులు చేయగా, కుమార్ కుషాగ్ర 58 పరుగులతో ఆకట్టుకున్నాడు. చివరి ఓవర్లలో విప్రాజ్ నిగమ్ వేగంగా ఆడి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతడు కేవలం 20 బంతుల్లో 30 పరుగులు సాధించి జట్టుకు



విలువైన పరుగులు జోడించాడు. అయితే చివరి ఓవర్‌లో భారత్-ఏ మూడు వికెట్లు కోల్పోవడంతో మరింత భారీ స్కోరు చేసే అవకాశాన్ని కోల్పోయింది. అయినప్పటికీ ఆర్యా, తిలక్ వర్మ, కుషాగ్రల అర్ధ సెంచరీలతో పాటు నిగమ్ మెరుపు ఇన్నింగ్స్ కారణంగా భారత్-ఏ 319 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఫ్ఘనిస్తాన్-ఏ ముందుంచింది. ఇప్పుడు బౌలర్లు కూడా రాణిస్తే భారత్-ఏకు ఈ మ్యాచ్‌లో విజయం సాధించే అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి.



# మెస్సీ ఫౌల్‌పై వివాదం

**బ్యూనస్ ఐరెస్, జూన్ 17 :** అర్జెంటీనా, అల్జీరియా జట్ల మధ్య జరిగిన అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ చేసిన ఫౌల్ తీవ్ర వివాదానికి దారితీసింది. మ్యాచ్ సందర్భంగా అల్జీరియా ఆటగాడిపై మెస్సీ వెనుక నుంచి చేసిన కఠిన టాకిల్‌పై అభిమానులు, విశ్లేషకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో ప్రత్యర్థి ఆటగాడు నొప్పితో మైదానంలో పడిపోగా, అది నేరుగా ఎరుపు కార్డు ఇవ్వాల్సిన స్థాయి ఫౌల్ అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఘటనను వీడియో సహాయ రిఫరీ వ్యవస్థ ద్వారా పరిశీలించినప్పటికీ, మ్యాచ్ రిఫరీ ఎలాంటి కార్డు చూపించకపోవడం వివాదానికి మరింత ఊతమిచ్చింది. సామాజిక మాధ్యమాల్లో అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ, ఒకే రకమైన ఫౌల్‌కు ఇతర ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటే, మెస్సీ విషయంలో ఎందుకు మినహాయింపు ఇచ్చారంటూ ప్రశ్నిస్తున్నారు. రిఫరీ నిర్ణయంపై క్రీడా వర్గాల్లో కూడా చర్చ సాగుతోంది. అయితే ఈ వివాదం మధ్యే మెస్సీ తన ఆటతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించాడు. అల్జీరియాపై జరిగిన మ్యాచ్‌లో మూడు గోల్స్ సాధించి హ్యాట్రిక్ నమోదు చేశాడు. మెస్సీ అద్భుత ప్రదర్శనతో అర్జెంటీనా జట్టు 3-0 తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ మొత్తం మీద ఆధిపత్యం ప్రదర్శించిన అర్జెంటీనా, ప్రత్యర్థికి పెద్దగా అవకాశాలు ఇవ్వకుండా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌తో మెస్సీ తన ఖాతాలో మరో చారిత్రక ఘనతను కూడా నమోదు చేసుకున్నాడు. ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడిగా నిలిచిన జర్మనీ మాజీ ఫుట్‌బాలర్ మిరోస్లావ్ క్లోజ్ సాధించిన 16 గోల్స్ రికార్డును మెస్సీ సమం చేసినట్లు క్రీడా వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరిగా గుర్తింపు పొందిన మెస్సీ, మరో అరుదైన మైలురాయిని చేరుకోవడంతో అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఒకవైపు రిఫరీ నిర్ణయంపై వివాదం కొనసాగుతుండగా, మరోవైపు మెస్సీ రికార్డు ప్రదర్శన ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మ్యాచ్‌కు సంబంధించిన వీడియోలు, ఫౌల్ ఘటన, హ్యాట్రిక్ గోల్స్ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

# ఫుట్‌బాల్ మ్యాచ్‌లో నార్వేకు ఘన ఆరంభం



**మసాచుసెట్స్, జూన్ 17 :** ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీ గ్రూప్-ఐ లీగ్ మ్యాచ్‌లో నార్వే జట్టు ఘన విజయంతో శుభారంభం చేసింది. జిల్లెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఇరాక్‌పై 4-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. దాదాపు 28 ఏళ్ల తర్వాత ప్రపంచకప్ వేదికపై అడుగుపెట్టిన నార్వే జట్టుకు అభిమానులు భారీ మద్దతు తెలిపారు. స్టేడియం నిండా నార్వే అభిమానులు తమ సంప్రదాయ 'వైకింగ్ రో' ప్రదర్శనతో సందడి చేసి ఆటగాళ్లలో ఉత్సాహాన్ని నింపారు. మ్యాచ్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన నార్వేకు స్టార్ స్ట్రైకర్ ఎర్లింగ్ హాలాండ్ అండగా నిలిచాడు. తన ప్రపంచకప్ అరంగేట్ర మ్యాచ్‌లోనే హాలాండ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 29వ నిమిషంలో తొలి గోల్ సాధించిన అతడు, 43వ నిమిషంలో మరో గోల్ నమోదు చేసి జట్టుకు కీలక ఆధిక్యాన్ని అందించాడు. ఇరాక్ జట్టు కూడా పోరాట పటిమను ప్రదర్శించింది. 39వ నిమిషంలో ఐమెన్ హుస్సేన్ శక్తివంతమైన హెడర్ ద్వారా గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేశాడు. దీంతో తొలి అర్ధభాగం ఉత్కంఠభరితంగా సాగింది. అయితే రెండో అర్ధభాగంలో నార్వే పూర్తి ఆధిపత్యం చెలాయించింది. 76వ నిమిషంలో లియో ఓస్టిగార్డ్ మరో గోల్ నమోదు చేయగా, మ్యాచ్ ముగింపు దశలో ఇరాక్ ఆటగాడు చేసిన స్వీయ గోల్‌తో నార్వే ఖాతాలో నాలుగో గోల్ చేరింది. దీంతో నార్వే 4-1 తేడాతో ఘన విజయం సాధించి గ్రూప్-ఐలో కీలక రెండు పాయింట్లు సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో హాలాండ్ అద్భుత ప్రదర్శనతో పాటు నార్వే అభిమానుల 'వైకింగ్ రో' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాది మంది అభిమానులు ఒకే తీరులో చేతులు పైకెత్తి చప్పట్లు కొడుతూ గర్జనలు చేయడంతో స్టేడియం మొత్తం మారుమోగిపోయింది. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. 'వైకింగ్ రో' అనేది నార్వే, ఐస్‌లాండ్ వంటి ఉత్తర యూరప్ దేశాల ఫుట్‌బాల్ అభిమానుల ప్రత్యేక సంప్రదాయం. అభిమానులు ఏకకాలంలో చేతులు పైకెత్తి చప్పట్లు కొడుతూ గట్టిగా గర్జనలు చేయడం ద్వారా ఆటగాళ్లలో యుద్ధస్ఫూర్తిని నింపుతారు. ఈ విన్యాసం ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటూ ఉంటుంది.



# ఎంబాప్పే ద్విగోల్ మెరుపు

**ఈస్ట్ రూథర్‌ఫోర్డ్, జూన్ 17:** ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీలో ఫ్రాన్స్ కెప్టెన్ కైలియన్ ఎంబాప్పే మరోసారి తన అసాధారణ ప్రతిభను చాటుకున్నాడు. సెనెగల్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ సాధించి జట్టును 3-1 తేడాతో విజయతీరాలకు చేర్చాడు. ఈ ప్రదర్శనతో ప్రపంచకప్ చరిత్రలో ఫ్రాన్స్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా కొత్త రికార్డు నెలకొల్పాడు. మూడో ప్రపంచకప్ ఆడుతున్న ఎంబాప్పే ఇప్పటివరకు టోర్నీ చరిత్రలో 14 గోల్స్ నమోదు చేశాడు. ప్రపంచకప్‌లలో అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాళ్ల జాబితాలో అతడు వేగంగా ముందుకు దూసుకెళ్తున్నాడు. ప్రస్తుతం జర్మనీ దిగ్గజం మిరోస్లావ్ క్లోజ్, అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీ చెరో 16 గోల్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. మరోవైపు బ్రెజిల్ మాజీ స్టార్ రొనాల్డో ఖాతాలో 15 గోల్స్ ఉన్నాయి. సెనెగల్‌తో జరిగిన మ్యాచ్‌లో 66వ నిమిషంలో ఎంబాప్పే తొలి గోల్ సాధించాడు. అంతకుముందు సెనెగల్ గోల్‌కీపర్ మెండీ ఫ్రాన్స్ దాడులను అడ్డుకుంటూ జట్టుకు అండగా నిలిచాడు. అయితే ఎంబాప్పే తొలి గోల్ తర్వాత ప్రత్యేక శైలిలో సంబరాలు జరుపుకోవడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వేణువు వాయించిన ఎంబాప్పే, ఆఫ్రికా జట్టుపై గోల్ సాధిస్తే అదే తరహా సంబరాన్ని ప్రదర్శిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. తన మాటను నిలబెట్టుకుంటూ గోల్ అనంతరం వేణువు ఊదుతున్నట్లుగా సంకేతం ఇచ్చాడు. మ్యాచ్ అదనపు సమయంలో 96వ నిమిషంలో మరో గోల్ సాధించి తన ఖాతాలో గోల్స్ సంఖ్యను 14కు చేర్చుకున్నాడు. ఈ ప్రదర్శనతో ప్రపంచ ఫుట్‌బాల్‌లో మరో చారిత్రక మైలురాయికి చేరువయ్యాడు. దేశం కోసం చరిత్ర సృష్టించడమే తన లక్ష్యమని, ఫ్రాన్స్‌కు మరోసారి ప్రపంచకప్ అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంబాప్పే వెల్లడించాడు. 2018 ప్రపంచకప్‌లో ఫ్రాన్స్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఎంబాప్పే, 2022లో జట్టును ఫైనల్‌కు చేర్చడంలోనూ ప్రధాన భూమిక పోషించాడు. ఇప్పుడు మరోసారి ఫ్రాన్స్ జట్టుకు నాయకత్వం వహిస్తూ ప్రపంచకప్ వేదికపై తన ప్రభావాన్ని చూపిస్తున్నాడు.

# వైభవ్‌తో ఘర్షణ.. లంక ఆటగాడిపై వేటు?

**దంబుల్లా, జూన్ 17:** శ్రీలంక-ఏ జట్టు ఆటగాడు విషెన్ హలంబగే, భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీల మధ్య మైదానంలో చోటుచేసుకున్న ఘర్షణ క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దంబుల్లా వేదికగా జరిగిన భారత్-ఏ, శ్రీలంక-ఏ ట్రైసిరీస్ మ్యాచ్ అనంతరం జరిగిన ఈ ఘటనపై శ్రీలంక క్రికెట్ బోర్డు క్రమశిక్షణా చర్యలు చేపట్టినట్లు సమాచారం. మ్యాచ్ రిఫరీ ప్రదీప్ జయప్రకాశ్ సమర్పించిన నివేదిక ఆధారంగా విషెన్ హలంబగేపై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించినట్లు జాతీయ క్రీడా మాధ్యమాలు వెల్లడించాయి. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. ఐసీసీ ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ టోర్నమెంట్ల మాదిరిగా విచారణ ప్రక్రియ నిర్వహించకుండా, అంపైర్ల నివేదిక ఆధారంగా శ్రీలంక బోర్డు నేరుగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలో మధ్యవర్తిత్వం చేసేందుకు ప్రయత్నించిన సీనియర్ వికెట్‌కీపర్ నిరోషన్ డిక్వెల్లాకు కూడా జరిమానా విధించినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే అతిగా అప్పీల్ చేసినందుకు వేరే ఉల్లంఘన కింద ఈ జరిమానా విధించినట్లు తెలుస్తోంది. ఘర్షణకు దారితీసిన అసలు కారణం మ్యాచ్ ముగిసిన తర్వాత జరిగిన మాటల యుద్ధమేనని సమాచారం. సూపర్ ఓవర్‌లో భారత్ ఓటమి పాలైన తర్వాత నిరాశతో మైదానం వీడుతున్న వైభవ్ సూర్యవంశీని లక్ష్యంగా చేసుకుని విషెన్ హలంబగే అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు వీడియోలు సూచిస్తున్నాయి. "మ్యాచ్ ముగిసింది..





ఇక ఇంటికి వెళ్లిపో. ఇది ఐపీఎల్ కాదు" అంటూ హలంబగే చేసిన వ్యాఖ్యలతో వైభవ్ ఆగ్రహానికి గురై అతడిని నెట్టివేసినట్లు తెలుస్తోంది. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇదిలా ఉండగా, ఈ ఘటనపై భారత క్రికెట్ నియంత్రణ మండలి కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందించారు. భారత ఆటగాళ్లు టోర్నమెంట్‌పై పూర్తి దృష్టి పెట్టాలని, ఇలాంటి వివాదాల వల్ల దారి తప్పకూడదని సూచించారు. వైభవ్ సూర్యవంశీపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకుండా బీసీసీఐ అతనికి క్లీన్‌చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. యువ ఆటగాళ్ల మధ్య జరిగిన ఈ ఘర్షణపై క్రికెట్ అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రత్యర్థి ఆటగాడి ప్రవర్తనను తప్పుబడుతుండగా, మరోవైపు మైదానంలో సంయమనం పాటించాల్సిన అవసరాన్ని నిపుణులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటన ట్రైసిరీస్ కంటే ఎక్కువగా చర్చనీయాంశంగా మారింది.

# గిల్ అరుదైన రికార్డు.. కోహ్లీ మార్క్‌కు చెక్

**లక్నో, జూన్ 17 :** భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వన్డే క్రికెట్‌లో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. స్వదేశంలో అత్యంత వేగంగా 1,000 వన్డే పరుగులు పూర్తి చేసిన భారత బ్యాటర్‌గా నిలిచి విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో లక్నో వేదికగా జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో ఈ మైలురాయిని అందుకున్నాడు. అద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతున్న గిల్ ఈ మ్యాచ్‌లో మరోసారి బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి అర్ధశతకం నమోదు చేశాడు. తన క్లాస్ బ్యాటింగ్‌తో భారత జట్టుకు శుభారంభం అందించడంతో పాటు కీలక రికార్డును సొంతం చేసుకున్నాడు. మరోవైపు భారత జట్టు సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా అరుదైన ఘనత సాధించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో 14,000 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా రికార్డు పుస్తకాల్లో చోటు దక్కించుకున్నాడు.




భారత క్రికెట్‌లో అత్యంత నిలకడైన బ్యాటర్లలో ఒకరిగా రోహిత్ మరో విశేషాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. రెండో వన్డే కోసం భారత జట్టులో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయగా, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్ తుది జట్టులో చోటు దక్కించుకున్నారు. భారత్ బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. 30 ఓవర్లు ముగిసే సమయానికి భారత్ 2 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసి భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. మూడు వన్డేల సిరీస్‌లో ఇప్పటికే భారత్ ఆధిపత్యం చాటుతోంది. తొలి వన్డేలో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన టీమిండియా 1-0 ఆధిక్యంలో ఉంది. రెండో మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగింది.



# నటి మృతి కేసులో కొత్త మలుపు..

## వైరల్ అవుతున్న చాట్‌లు



సినీ, టెలివిజన్ రంగాల్లో నటిగా గుర్తింపు తెచ్చుకున్న సంచితా ఉగలే అనుమానాస్పద మృతి కేసులో కొత్త పరిణామాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె మరణానికి ముందు జరిగినట్లు చెబుతున్న కొన్ని వ్యక్తిగత సందేశాలు బయటకు రావడంతో కేసు దర్యాప్తు మరింత ఆసక్తికరంగా మారింది. చిన్న వయసులోనే సినీ రంగంలో స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకున్న సంచితా, కొంతకాలంగా మానసిక ఒత్తిడి, ఆందోళన సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆమె వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కూడా పొందుతున్నట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. అయితే ఇటీవల ఆమె తన నివాసంలో ప్రాణాలు తీసుకోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సంచితా మరణం అనంతరం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సినీ పరిశ్రమలో ఎదురైన ఒత్తిళ్లు, అవకాశాల కోసం జరిగిన పోరాటం ఆమె మానసిక స్థితిపై ప్రభావం చూపి ఉండవచ్చని సన్నిహితులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, తన కుమార్తె మరణంపై అనేక సందేహాలు ఉన్నాయని ఆమె తండ్రి పేర్కొన్నట్లు సమాచారం. కొందరి వేధింపులు, నిరంతర ఒత్తిడి ఆమెను తీవ్రంగా కలిచివేసి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, సంచితా మరియు ఆమె మానసిక వైద్యుడి మధ్య జరిగినట్లు ప్రచారంలో ఉన్న సందేశాల చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాటి ప్రకారం ఆమె భవిష్యత్తుపై ఆందోళన, ఆత్మవిశ్వాస లోపం, వృత్తిపరమైన ఒత్తిడితో బాధపడుతున్నట్లు కనిపిస్తోందని వార్తలు వెలువడుతున్నాయి. షూటింగ్ సమయంలో సంభాషణలు గుర్తుంచుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మునుపటి మాదిరిగా పని చేయలేకపోతున్నానని ఆమె పేర్కొన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సందేశాల ప్రామాణికతపై ఇప్పటివరకు అధికారిక ధృవీకరణ లేదు. దర్యాప్తు సంస్థలు అన్ని కోణాల్లో కేసును పరిశీలిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న సమాచారం నిజానిజాలపై అధికారిక వివరాలు వెలువడే వరకు వేచి చూడాల్సిన అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు. సంచితా మృతి ఘటన సినీ రంగంలో మానసిక ఆరోగ్యం, వృత్తిపరమైన ఒత్తిళ్లపై మరోసారి చర్చకు దారితీసింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఆల్ఫా ట్రైలర్ విడుదల

యష్ రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మక స్పై యూనివర్స్ నుంచి వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'ఆల్ఫా' అధికారిక ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆలియా భట్, శర్వరీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కు శివ్ రావైల్ దర్శకత్వం వహించారు. బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఆల్ఫా' చిత్రం వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో వస్తున్న మొట్టమొదటి మహిళా ప్రధాన స్పై యాక్షన్ థ్రిల్లర్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్‌లో భారతదేశపు తదుపరి తరం సైనికులను తయారు చేసే రహస్య ప్రోగ్రామ్ 'ఆల్ఫా' చుట్టూ కథ తిరుగుతున్నట్లు చూపించారు. 'గొరిల్లా కాదు? తోడేలులా జీవించాలి' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఇక ట్రైలర్‌లో ఆలియా భట్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించారు. శర్వరీతో కలిసి భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, గూఢచర్యం, హెవీ కాంబాట్ ట్రైనింగ్ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. 'ది రైల్వే మెన్' ఫేమ్ శివ్ రావైల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మాణంలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.






# పెద్ది నుంచి చికిరి చికిరి ఫుల్ సాంగ్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటించిన సూపర్ హిట్ చిత్రం 'పెద్ది' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'చికిరి చికిరి' అనే పాటకి సంబంధించిన ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్, మాస్ కొరియోగ్రఫీ హైలైట్‌గా నిలిచాయి. చరణ్ రగ్డ్ లుక్‌లో, ఊర మాస్ స్టెప్పులతో ఇరగదీయగా, జాన్వీ కపూర్ ట్రెడిషనల్ అవుట్‌ఫిట్‌లో కుర్రకారు మతులు పోగొడుతోంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.

# లాయర్ పాత్రలో కీర్తి సురేశ్

జులై 24న విడుదల కానున్న సత్తియవాన్ సావిత్రి

ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకత్వంలో, కథానాయిక కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కోర్టు రూమ్ డ్రామా చిత్రం 'సత్తియవాన్ సావిత్రి' విడుదల తేదీ ఖరారైంది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని కీర్తి తన ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా పంచుకున్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో కీర్తి సురేశ్ న్యాయవాదిగా ప్రత్యర్థిని సవాల్ చేస్తున్నట్లు కన్పించింది. ఈ పోస్టర్‌పై అభిమానులు స్పందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మరో పవర్‌ఫుల్ పాత్రలో కీర్తిని చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ కామెంట్లు పెట్టారు. ఈ చిత్రం గురించి దర్శకుడు ప్రవీణ్ ఎస్ విజయ్ ఇటీవల మాట్లాడుతూ.. 'న్యాయానికీ, చట్టానికీ మధ్య తేడా ఉంటుంది. తన భర్త కేసులో భాగమైన సావిత్రి అనే న్యాయవాది కథే ఈ చిత్రం. ఆమె న్యాయం కోసం పోరాడుతుంటే, ఆమె సీనియర్‌కు మాత్రం చట్టమే ముఖ్యం. పరిస్థితుల కారణంగా ఆమె తన సీనియర్‌తోనే తలపడాల్సి వస్తుంది' అని తెలిపారు. 'హార్ట్ బీట్' ఫేమ్ చారుకేశ్ ఇందులో కీర్తి భర్తగా నటిస్తున్నారు. ఇక కీర్తి తదుపరి ఓ భారీ బ్జడెట్ రొమాంటిక్ థ్రిల్లర్ కోసం ప్రముఖ దర్శకుడితో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ భారీస్థాయిలో రూపొందనుందని, ఇప్పటివరకు చేయని జోనర్‌లో ఆమె కనిపించనున్నారని టాక్. అటు కీర్తి, రాజ్‌కుమార్ రావ్ జంటగా నటించిన 'రఫ్తార్' చిత్రం కూడా విడుదల కానుంది.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

గురువారం
18-06-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 162


MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## కామారెడ్డి గురుకుల టెండర్లలో గోల్‌మాల్!

### లీస్ట్ కొటేషన్‌ను కాదని అనునాయులకు కట్టబెట్టిన అధికారులు

- సాక్షాత్తు జిల్లాస్థాయి అధికారి సమక్షంలోనే నిబంధనల ఉల్లంఘన
- శానిటైజేషన్ టెండర్లలో రూల్స్ తుంగలో తొక్కిన వైనం
- తక్కువకు కోట్ చేసినా దక్కని టెండర్
- నోటిఫికేషన్‌లో లేని 'సీనియారిటీ' సాకుతో హయ్యర్ టెండర్‌కు కేటాయింపు
- వివరణ కోరినా స్పందించని జేసీ
- జేసీ విచారణ జరపాలని డిమాండ్

3






# సంగారెడ్డి నవోదయకు 'ఈగో'ల శాపం!

## ఎంపీ వర్సెస్ మంత్రి మొండిపట్టు

- ప్రజాప్రతినిధుల పంతాలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- అనుమతులు వచ్చినా నిలిచిన నవోదయ స్కూల్
- పటాన్‌చెరువులోనే పెట్టాలని ఎంపీ పట్టు
- అందోల్‌లోనే నిర్మించాలంటున్న మంత్రి
- అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్న జిల్లా అధికారులు
- ఇప్పటికీ పూర్తికాని భూమి కేటాయింపు ప్రక్రియ
- రాష్ట్రంలో దాదాపుగా మిగతా పాఠశాలలు ప్రారంభం
- సంగారెడ్డిలోనే భూమి కేటాయింపునకు మోకాలడ్డు
- ఏటా దెబ్బె మంది విద్యార్థులకు అన్యాయం
- వెంటనే చొరవ చూపాలని తల్లిదండ్రుల డిమాండ్

2

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థ బలోపేతం కోసం ఎన్నో సంస్కరణలు వస్తున్నా, సంగారెడ్డి జిల్లాలో మాత్రం బాధ్యత గల ప్రజాప్రతినిధుల అహంకారం పేద విద్యార్థుల పాలిట శాపంగా మారింది. తమను నమ్మి ఓట్లేసిన ప్రజల పిల్లలకు దక్కాల్సిన కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యావకాశాన్ని కొందరు నేతలు తమ వ్యక్తిగత పంతాల కోసం బలిపీఠం ఎక్కిస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయగా, అందులో ఒకటి సంగారెడ్డి జిల్లాకు కేటాయించారు. అయితే, జిల్లాకు చెందిన ఒక ఎంపీ, రాష్ట్ర మంత్రి మధ్య నియోజకవర్గాల స్థల వివాదం, వ్యక్తిగత ప్రతిష్టల పోరాటం కారణంగా ఇప్పటివరకు ఈ స్కూల్‌కు సంబంధించిన ల్యాండ్ అలాట్‌మెంట్ ప్రక్రియ పూర్తి కాలేదు. బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులే బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుండటంపై జిల్లావ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్) :




# గొల్లపల్లికి అసలు సెక్రటరీ ఎవరు?

## నెల రోజుల వ్యవధిలోనే నలుగురు పంచాయతీ కార్యదర్శుల మార్పు


- పరిపాలనలో తీవ్ర గందరగోళం, అయోమయం
- వారానికో కొత్త సెక్రటరీ రావడంతో నిలిచిన గ్రామాభివృద్ధి
- పన్నుల వసూళ్లు, ధ్రువపత్రాల జారీ లేక సామాన్య ప్రజల అవస్థలు
- మునిదేవునిపల్లి, గుంతపల్లి, అలియాబాద్ కార్యదర్శులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు
- ఉన్నతాధికారుల మధ్య కొరవడిన సమన్వయం
- తెరవెనుక సాగుతున్న పైరవీలు

5

# మేం ఖాతరు చేయం!?

## అధికారులు ఆదేశించినా డోంట్ కేర్

★సిరి★ కథనాలకు స్పందించిన అధికారులు



4

సిరి ఎఫెక్ట్

పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని పలు కమర్షియల్ ఆర్ఎంసి (రెడీ మిక్స్ కాంక్రీట్) ప్లాంట్లు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అధికారులు చెప్పినంత మాత్రాన మా పనులు ఆగవు అంటూ యథేచ్ఛగా..ఇష్టారీతిగా..నిబంధనలకు వ్యతిరేకంగా తమ ప్లాంట్లను మూడు పువ్వులు..ఆరు కాయలుగా నడిపిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు నిర్వహించిన తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ శాఖకు కూడా సమాచారం అందించారు. అయినప్పటికీ సంబంధిత ప్లాంట్లు యథావిధిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. దీంతో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కమర్షియల్ ఆర్ఎంసి ప్లాంట్లపై సీజ్ చర్యలు చేపట్టేందుకు పీసీబీ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉల్లంఘనలకు సంబంధించిన పూర్తి ఆధారాలను కలెక్టర్‌కు అందజేసి చర్యలకు అనుమతి కోరారు.

రామచంద్రపురం, (సిరి న్యూస్):

- నోటీసులు ఇచ్చినా యథేచ్ఛగా ఆర్ఎంసి ప్లాంట్ల నిర్వహణ
- పవర్ కట్ సూచనలు వచ్చినా కొనసాగుతున్న కార్యకలాపాలు
- కమర్షియల్ ప్లాంట్ల సీజ్‌కు పీసీబీ చర్యలు
- కలెక్టర్‌కు నివేదిక సమర్పణ
- క్యాప్టివ్ ప్లాంట్లపైనా ప్రత్యేక నిఘా
- సిఎఫ్ఈ, సిఎఫ్ఓ లేని వాటిపైనా కొరడా






# సంగారెడ్డి నవోదయకు 'ఈగో'ల శాపం!

## ఎంపీ వర్సెస్ మంత్రి మొండిపట్టు

- ప్రజాప్రతినిధుల పంతాలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- అనుమతులు వచ్చినా నిలిచిన నవోదయ స్కూల్
- పటాన్‌చెరువులోనే పెట్టాలని ఎంపీ పట్టు
- అందోల్‌లోనే నిర్మించాలంటున్న మంత్రి
- అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్న జిల్లా అధికారులు
- ఇప్పటికీ పూర్తికాని భూమి కేటాయింపు ప్రక్రియ
- రాష్ట్రంలో దాదాపుగా మిగతా పాఠశాలలు ప్రారంభం
- సంగారెడ్డిలోనే భూమి కేటాయింపునకు మోకాలడ్డు
- ఏటా డెబ్బై మంది విద్యార్థులకు అన్యాయం
- వెంటనే చొరవ చూపాలని తల్లిదండ్రుల డిమాండ్

**(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్):తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థ బలోపేతం కోసం ఎన్నో సంస్కరణలు వస్తున్నా, సంగారెడ్డి జిల్లాలో మాత్రం బాధ్యత గల ప్రజాప్రతినిధుల అహంకారం పేద విద్యార్థుల పాలిట శాపంగా మారింది. తమను నమ్మి ఓట్లేసిన ప్రజల పిల్లలకు దక్కాల్సిన కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యావకాశాన్ని కొందరు నేతలు తమ వ్యక్తిగత పంతాల కోసం బలిపీఠం ఎక్కిస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయగా, అందులో ఒకటి సంగారెడ్డి జిల్లాకు కేటాయించారు. అయితే, జిల్లాకు చెందిన ఒక ఎంపీ, రాష్ట్ర మంత్రి మధ్య నియోజకవర్గాల స్థల వివాదం, వ్యక్తిగత ప్రతిష్టల పోరాటం కారణంగా ఇప్పటివరకు ఈ స్కూల్‌కు సంబంధించిన ల్యాండ్ అలాట్‌మెంట్ ప్రక్రియ పూర్తి కాలేదు. బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులే బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుండటంపై జిల్లావ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.**

### ఎంపీ వర్సెస్ మంత్రి

సాధారణంగా ఏ జిల్లాకైనా ఉచిత వసతులతో కూడిన నవోదయ స్కూల్ మంజూరైతే, తమ నియోజకవర్గానికి తెచ్చుకోవాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు తాపత్రయపడతారు. కానీ సంగారెడ్డిలో మాత్రం వచ్చిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా రాజకీయ రంగు పులిమారు. జిల్లాకు చెందిన ఎంపీ 'మా కేంద్ర ప్రభుత్వం ఈ స్కూల్ ఇచ్చింది, కాబట్టి నేను చెప్పిన పటాన్‌చెరువు నియోజకవర్గంలోనే దీనిని పెట్టాలి' అని పట్టుబడుతున్నారు. దీనికి కౌంటర్‌గా రాష్ట్ర మంత్రి 'నేను జిల్లా మంత్రిని.. నా ఇలాకా అయిన ఆందోల్ నియోజకవర్గంలోనే దీనిని పెట్టాలి.. అయినా స్కూల్‌కు ల్యాండ్ ఇచ్చేది మా రాష్ట్ర ప్రభుత్వమే కదా!' అంటూ మొండిపట్టు వీడటం లేదు. ఈ ఇద్దరు పెద్దల మధ్య నడుస్తున్న ఈగో వార్‌తో నవోదయ పాఠశాల ఏర్పాటు ఫైళ్లలోనే మగ్గిపోతోంది.


### అడకత్తెరలో అధికారులు..

ఈ ఇద్దరు ప్రజాప్రతినిధుల పంతాల నడుమ జిల్లా అధికారులు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. ఫైల్‌ను ఎటు కదపలేక, ఏ ప్రజాప్రతినిధి వైపు మొగ్గు చూపితే ఎవరి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందోనని భయంతో ఫైల్‌ను జేసీ కార్యాలయంలోనే పెండింగ్‌లో పెట్టారు. ఈ విషయమై 'సిరి న్యూస్' సంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారిణి రోహితను వివరణ కోరగా.. నేను ఇక్కడికి కొత్తగా బదిలీపై వచ్చాను, ఈ నవోదయ స్కూల్ వివాదంపై నాకు పూర్తి వివరాలు తెలియవు, ఆఫీసులో అడిగి తెలుసుకోండి.. అంటూ సమాధానాన్ని దాటవేశారు. కాగా నవోదయ ఫైల్ ఇన్‌ఛార్జ్ సురేఖ మాట్లాడుతూ.. ఇప్పటివరకు స్కూల్‌కు ల్యాండ్ అలాట్‌మెంట్ జరగలేదు, ప్రస్తుతం ఆ ఫైల్ జేసీ గారి దగ్గరే పెండింగ్‌లో ఉంది అని స్పష్టం చేశారు.

### మిగతావన్నీ దాదాపుగా షురూ..

చిత్రమేమిటంటే, రెండేళ్ల క్రితం సంగారెడ్డితో పాటు రాష్ట్రంలో అనుమతులు పొందిన మిగతా ఆరు నవోదయ పాఠశాలలు దాదాపుగా ప్రారంభమయ్యాయి. కేవలం సంగారెడ్డి జిల్లాలో మాత్రమే ప్రజాప్రతినిధుల అహంకారం వల్ల ఇప్పటివరకు సెంటు భూమి కూడా కేటాయించలేదు. సకాలంలో ల్యాండ్ అలాట్‌మెంట్ చేసి ఉండి ఉంటే.. ఈ పాటికి ఏటా 60 నుండి 70 మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అభ్యసించేవారు. కార్పొరేట్ స్థాయి ఉచిత స్కూలుకు ప్రజాప్రతినిధులే మోకాళ్ల అడ్డుపడుతుండటంపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇద్దరు ప్రజాప్రతినిధులు తమ ఈగోలను పక్కనబెట్టి, వెంటనే చొరవ తీసుకుని ల్యాండ్ కేటాయించి స్కూలు ప్రారంభించేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



# రైతుల కన్నీళ్లు తుడిచాకే నల్లకుంట చెరువు సుందరీకరణ

- శుద్ధి చేయని చెరువుపై సుందరీకరణ ఎందుకని గ్రామస్తుల ప్రశ్న
- కాలుష్య చెరువుకు రంగులు కాదు ముందుగా ప్రాణం పోయాలి
- రసాయన వ్యర్థాలతో రైతాంగానికి పెరుగుతున్న కష్టాలు
- నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని పోరాట కమిటీ డిమాండ్
- మూగజీవాల ప్రాణాలు తీస్తున్న కలుషిత నీరు
- నల్లకుంట చెరువు శుద్ధి తర్వాతే సుందరీకరణ చేపట్టాలి
- గ్రామస్తుల ఆందోళన

**గుమ్మడిదల, జూన్ 17 (సిరి న్యూస్):** కాలుష్య బారిన పడిన నల్లకుంట చెరువును పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన తర్వాతే సుందరీకరణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు గ్రామానికి చెందిన కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు చెరువు సుందరీకరణ పనుల ప్రారంభ కార్య క్రమాన్ని అడ్డుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెరువు కాలుష్య సమస్యను పరిష్కరించకుండా కేవలం సుందరీకరణ పనులు చేపట్టడం వల్ల అసలు సమస్యకు పరిష్కారం లభించదని పేర్కొన్నారు. ముందుగా చెరువులో పేరుకుపోయిన కాలుష్యాన్ని పూర్తిగా తొలగించి, చెరువును పునరుద్ధరించిన అనంతరం మాత్రమే సుందరీకరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో చెరువు ఎగువ ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల నుంచి విడుదలయ్యే రసాయన వ్యర్థ జలాలు నల్లకుంట చెరువులోకి చేరడం వల్ల చెరువు తీవ్ర కాలుష్యానికి గురైందని ఆరోపించారు. ఈ కాలుష్య నీటిని సాగునీటిగా వినియోగిస్తున్న రైతుల పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, వ్యవసాయం చేయడమే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య ప్రభావంతో పంటల దిగుబడులు తగ్గిపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెరువులోని కలుషిత నీటిని తాగిన పశువులు, ఇతర మూగజీవులు మృత్యువాత పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. దీంతో గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. చెరువులో పేరుకుపోయిన కాలుష్య జలాలను పూర్తిగా తొలగించి, భవిష్యత్తులో పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు చెరువులోకి చేరకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేసింది. కాలుష్య ప్రభావంతో నష్టపోయిన రైతు కుటుంబాలకు తగిన పరిహారం అందించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.





### చెరువు సుందరీకరణకు వ్యతిరేకం కాదు సమస్య పరిష్కారం ముఖ్యం

తాము చెరువు సుందరీకరణకు వ్యతిరేకం కాదని, అయితే ప్రజలకు ఉపయోగపడే విధంగా ముందుగా చెరువును పూర్తిస్థాయిలో శుద్ధి చేసి, నీటి నాణ్యతను పునరుద్ధరించిన తర్వాత ఆధునికీకరణ, సుందరీకరణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. చెరువు పునరుద్ధరణకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ ప్రజల ఆరోగ్యం, రైతుల జీవనోపాధి పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువును కాలుష్య రహితంగా మార్చి, గ్రామస్తులందరికీ ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తే సుందరీకరణ పనులకు గ్రామ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు వెల్లడించారు. ప్రస్తుతం నల్లకుంట చెరువు సమస్యపై ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..

**రామాయంపేట,జూన్ 17( సిరి న్యూస్)**అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను రామాయంపేట, మెదక్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. మెదక్ పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు హోండా యాక్టివా వాహనంపై గంజాయిని తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు, బుధవారం అక్కన్నపేట రైల్వే గేట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో మెదక్ ప్రాంతానికి చెందిన కేంద్రె నిఖిల్, చింతకుంట ప్రేమ్‌కుమార్‌లు హోండా యాక్టివా పై గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి గంజాయితో పాటు వాహనాన్ని, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో రామాయంపేట ఇన్‌స్పెక్టర్ టి నరేందర్, మెదక్ డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, రామాయంపేట ఎస్ఐ ఎస్ హరీష్, డీటీఎఫ్ ఎస్ఐ బాలయ్యతో పాటు ట్రైనీ ఎస్ఐ ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి గురుకుల టెండర్లలో గోల్‌మాల్!

### లీస్ట్ కొటేషన్‌ను కాదని అనునాయులకు కట్టబెట్టిన అధికారులు

- సాక్షాత్తు జిల్లాస్థాయి అధికారి సమక్షంలోనే నిబంధనల ఉల్లంఘన
- శానిటైజేషన్ టెండర్లలో రూల్స్ తుంగలో తొక్కిన వైనం
- తక్కువకు కోట్ చేసినా దక్కని టెండర్
- నోటిఫికేషన్‌లో లేని 'సీనియారిటీ' సాకుతో హయ్యర్ టెండర్‌కు కేటాయింపు
- వివరణ కోరినా స్పందించని జీసీ
- జేసీ విచారణ జరపాలని డిమాండ్

**(కామారెడ్డి - సిరి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యాలయాలకు సేవలు, సామాగ్రి కొనుగోలు టెండర్ల కేటాయింపులో భారీ గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాక్షాత్తు ఓ జిల్లాస్థాయి అధికారి చక్రం తిప్పి, నిబంధనలకు విరుద్ధంగా లీస్ట్ టెండర్‌ను పక్కనబెట్టి, అధిక ధర కోట్ చేసిన తమ అనునాయులకు పనులను అప్పనంగా కట్టబెట్టడం వివాదాస్పదంగా మారింది. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జిల్లా పరిధిలోని లింగంపేట, కామారెడ్డి మండలాల్లోని గురుకుల పాఠశాలల్లో శానిటైజేషన్ సేవల కోసం ఈ ఏడాది ఏప్రిల్ 4, 2026 నాడు అదనపు కలెక్టర్ పేరిట టెండర్ నోటిఫికేషన్ విడుదలయింది. ఈ పనుల కోసం నలుగురు కాంట్రాక్టర్లు తమ కొటేషన్లను దాఖలు చేశారు. ఇందులో ముగ్గురు వరుసగా రూ. 38వేలు, రూ. 37వేలు, రూ. 35వేలు కోడ్ చేయగా.. ఏ. రేణుక అనే మహిళా కాంట్రాక్టర్ అత్యంత తక్కువగా రూ. 32,500 కోట్ చేసి ఎల్-1 గా నిలిచారు. నిబంధనల ప్రకారం అత్యంత తక్కువ ధరకు సేవలు అందించే వారికే టెండర్ దక్కాలి. కానీ ఇక్కడ సీనియారిటీ లేదనే సాకుతో ఆమె టెండర్‌ను తిరస్కరించి, ఎక్కువ మొత్తం కోట్ చేసిన వారికి కేటాయించారు. అయితే, అధికారిక పేపర్ నోటిఫికేషన్‌లో ఎక్కడా కూడా సీనియారిటీ కావాలనే నిబంధనను పొందుపరచకపోవడం గమనార్హం.


### స్పందించని అధికారులు.. విచారణకు డిమాండ్

రూల్స్ పాటించాల్సిన అధికారులే తమకు నచ్చిన వారికి పనులు ఇచ్చుకోవడానికి కొత్త సాకులు వెతకడంపై స్థానికంగా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ టెండర్ కేటాయింపు అక్రమాలపై సిరి న్యూస్ ప్రతినిధి వివరణ కోరడానికి గురుకుల కోఆర్డినేటర్ ని సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. చివరకు వాట్సాప్ ద్వారా వివరణ కోరినప్పటికీ ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడం గమనార్హం. ఈ వ్యవహారంపై జాయింట్ కలెక్టర్ తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం లీస్ట్ కొటేషన్ వేసిన వారికే టెండర్ దక్కేలా న్యా యం చేయాలని బాధితులు,స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలసంస్థ, సంగారెడ్డి (జిల్లా)
RC. No.A1/DCO/SRD/01/2026-27 తేది: 12.06.2026
టెండరు ప్రకటన
[illegible]
District Coordinator Officer
Sangareddy District
Telangana Social Welfare
Residential Educational Institutions
సంతకం
అదనపు కలెక్టర్/ DPC ఛైర్మన్
సంగారెడ్డి జిల్లా.
DIPR R.O.No. 4203-PP/CL/ADVT/2026-27 Dt 12-06-2026



- నోటీసులు ఇచ్చినా యథేచ్ఛగా ఆర్ఎంసి ప్లాంట్ల నిర్వహణ
- పవర్ కట్ సూచనలు వచ్చినా కొనసాగుతున్న కార్యకలాపాలు
- కమర్షియల్ ప్లాంట్ల సీజ్‌కు పీసీబీ చర్యలు
- కలెక్టర్‌కు నివేదిక సమర్పణ
- క్యాప్టివ్ ప్లాంట్లపైనా ప్రత్యేక నిఘా
- సిఎఫ్ఈ, సిఎఫ్ఓ లేని వాటిపైనా కొరడా

★సిరి★ కథనాలకు స్పందించిన అధికారులు




# మేం ఖాతరు చేయం!?

## అధికారులు ఆదేశించినా డోంట్ కేర్

**రామచంద్రపురం, జూన్ 17 (సిరి న్యూస్):** పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని పలు కమర్షియల్ ఆర్ఎంసి (రెడీ మిక్స్ కాంక్రీట్) ప్లాంట్లు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అధికారులు చెప్పినంత మాత్రాన మా పనులు ఆగవు అంటూ యధేచ్ఛగా..ఇష్టారీతిగా.. నిబంధనలకు వ్యతిరేకంగా తమ ప్లాంట్లను మూడు పువ్వులు..ఆరు కాయలుగా నడిపిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు నిర్వహించిన తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ శాఖకు కూడా సమాచారం అందించారు. అయినప్పటికీ సంబంధిత ప్లాంట్లు యథావిధిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. దీంతో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కమర్షియల్ ఆర్ఎంసి ప్లాంట్లపై సీజ్ చర్యలు చేపట్టేందుకు పీసీబీ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉల్లంఘనలకు సంబంధించిన పూర్తి ఆధారాలను కలెక్టర్‌కు అందజేసి చర్యలకు అనుమతి కోరారు.

### కమర్షియల్ ప్లాంట్ల సీజ్‌కు పీసీబీ చర్యలు..

ఆర్ఎంసి ప్లాంట్ల వ్యవహారంపై *సిరి* వివరణ కోరగా, పీసీబీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయలక్ష్మి స్పందించారు. కొన్ని కమర్షియల్ ఆర్ఎంసి ప్లాంట్లు అవసరమైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. వాటిపై చర్యలు తీసుకునేందుకు అవసరమైన అన్ని ఆధారాలతో జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించామని, కలెక్టర్ ఆదేశాలు అందిన వెంటనే సంబంధిత ప్లాంట్లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

### క్యాప్టివ్ ప్లాంట్లపైనా ప్రత్యేక నిఘా..

కమర్షియల్ ప్లాంట్లతో పాటు పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని క్యాప్టివ్ ఆర్ఎంసి ప్లాంట్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు విజయలక్ష్మి తెలిపారు. ఆయా ప్లాంట్లకు సిఎఫ్ఈ (స్థాపన అనుమతి), సిఎఫ్ఓ (నిర్వహణ అనుమతి) ఉన్నాయా లేదా అనే అంశంపై సమగ్ర తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలితే అలాంటి ప్లాంట్లపై కూడా సీజ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిబంధనలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు కొనసాగుతాయని విజయలక్ష్మి వెల్లడించారు. అక్రమ ఆర్ఎంసి ప్లాంట్ల వ్యవహారంపై సిరి ప్రచురించిన వరుస కథనాల నేపథ్యంలో అధికారులు స్పందించి చర్యలను వేగవంతం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.












# చెత్తకు చెక్ పరిశుభ్ర గ్రామాలే లక్ష్యం

**మెదక్ జూన్ 17 సిరి న్యూస్** గ్రామాలను పరిశుభ్రంగా ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్-2026పై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పిలుపునిచ్చారు. ఏప్రిల్ 1, 2026 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఈ నూతన నిబంధనలను మెదక్ జిల్లా లోని అన్ని గ్రామపంచాయతీల్లో కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని 492 గ్రామపంచాయతీల పరిధిలో ప్రతి ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించడం తప్పనిసరి అని తెలిపారు. చెత్తను వేరు చేయకుండా ఇస్తే స్వీకరించబోమని, రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొత్త నిబంధనల ప్రకారం తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, పారిశుధ్య వ్యర్థాలు, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా చెత్తను వర్గీకరించాల్సి ఉంటుందని వివరించారు. కూరగాయల తొక్కలు, ఆహార అవశేషాలు, పూలు, ఆకులు వంటి జీవ వ్యర్థాలను తడి చెత్తగా, పేపర్, ప్లాస్టిక్, గాజు, లోహాలు వంటి వాటిని పొడి చెత్తగా వేరు చేయాలని తెలిపారు. డైపర్లు, శానిటరీ న్యాప్కిన్లు, మాస్కులు వంటి వాటిని పారిశుధ్య వ్యర్థాలుగా, వాడిన ఇంజెక్షన్లు, బ్యాటరీలు, మొబైల్ చార్జర్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా గుర్తించి వేరు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలు చెత్త సేకరణ కోసం వినియోగించే ట్రాక్టర్లలో నాలుగు రకాల చెత్తను విడివిడిగా సేకరించేందుకు ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సేకరించిన తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని, పొడి చెత్తను రీసైక్లింగ్ సంస్థలకు పంపించాలని తెలిపారు. పారిశుధ్య వ్యర్థాలను ఇన్సినరేటర్లలో నిర్వీర్యం చేయడంతో పాటు ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలను అధీకృత రీసైక్లింగ్ యూనిట్లకు పంపించాలని పేర్కొన్నారు. సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుండాలని సూచించారు. వ్యర్థాలను భూమిలో పూడ్చివేసే విధానాన్ని తగ్గించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడమే ఈ నూతన నిబంధనల ప్రధాన ఉద్దేశమన్నారు. మెదక్ జిల్లాలో ఇప్పటికే 11 బల్క్ వేస్ట్ జనరేటర్ సంస్థలు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ భాగస్వాములై గ్రామాలను పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య కోరారు.







# ఎర్ర చెరువు.. మినీ ట్యాంక్‌బండ్ కల ఎప్పుడో?

- హామీల వరదే తప్ప.. అభివృద్ధి అడుగులు ఎక్కడ?
- బతుకమ్మ వేళ మహిళల కష్టాలు వర్ణనాతీతం
- వేల ఎకరాలకు జీవనాధారమైన చెరువుకు మరమ్మతులు శూన్యం
- మున్సిపాలిటీగా మారినా ఎర్ర చెరువు అభివృద్ధికి నోచని నిధులు

**గుమ్మడిదల, జూన్ 17 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న ఎర్ర చెరువు గ్రామ ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉన్న అతి పెద్ద చెరువుగా గుర్తింపు పొందింది. ఒకప్పుడు గ్రామానికి జీవనాడిగా నిలిచిన ఈ చెరువు నేడు నిర్లక్ష్యానికి గురవుతూ ప్రజల ఆవేదనకు కారణమవుతోంది. ప్రతి ఎన్నికల సమయంలో ఈ చెరువును సుందరీకరించి మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తామని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు చెరువులోని నీటి మట్టంలా తగ్గిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నో ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించే ఈ చెరువు, గ్రామ ప్రజలకు ఉదయం, సాయంత్రం నడకకు అనువైన ప్రదేశంగా కూడా ఉపయోగపడుతోంది. అంతేకాకుండా గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు తమ ఇళ్ల నుంచి తీసుకొచ్చిన బతుకమ్మలను గౌరమ్మ రూపంలో ఈ చెరువులోనే నిమజ్జనం చేస్తుంటారు.

### బతుకమ్మ సంబరాల్లో మహిళలకు తప్పని ఇబ్బందులు

బతుకమ్మ పండుగ సందర్భంగా ఎర్ర చెరువు వద్దకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలివస్తారు. అయితే చెరువు కట్టపై సరైన మెట్లు, భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళల సౌకర్యార్థం చెరువు కట్టపై మెట్లు నిర్మించి, ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని నాయకులు ప్రతి ఏడాది హామీలు ఇస్తున్నప్పటికీ, పండుగ ముగిసిన వెంటనే ఆ హామీలు మరుగున పడిపోతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### చెరువు కట్ట ఎత్తు పెరిగినా.. సమస్యలకు పరిష్కారం లేదా?

గతంలో చెరువు కట్టను ఎత్తుగా మార్చినప్పటికీ, దిగువ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ భూములకు సరైన ప్రయోజనం కలగలేదని రైతులు పేర్కొంటున్నారు. శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టకుండా తాత్కాలిక చర్యలకే పరిమితమవుతున్నారని ఆరోపిస్తున్నారు. చెరువు అభివృద్ధి పేరుతో ఎన్నో ప్రకటనలు వచ్చినా, పనులు మాత్రం ముందుకు సాగడం లేదని గ్రామస్థులు అంటున్నారు. పారిశ్రామిక వాడలో ప్రజా అవసరాలకు ప్రాధాన్యం లేదా గుమ్మడిదల పారిశ్రామిక వాడలో అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ, ప్రజలకు ఉపయోగపడే శాశ్వత అభివృద్ధి పనులపై పెద్దగా దృష్టి సారించడంలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతోంది. వ్యక్తిగత ప్రయోజనాలు, ఆర్థిక లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారే తప్ప, పదిమందికి మేలు చేసే కార్యక్రమాలపై చొరవ చూపడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

### మున్సిపాలిటీగా మారినా మారని పరిస్థితి

గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారి ఏడాదికి పైగా గడిచినా, ఎర్ర చెరువు మరమ్మతులు, అభివృద్ధి పనుల కోసం ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదని స్థానికులు చెబుతున్నారు. నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టి నెలలు గడుస్తున్నా చెరువు పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదని పేర్కొంటున్నారు. గత పాలక వర్గాల మాదిరిగానే ప్రస్తుత పాలకవర్గం కూడా ఎర్ర చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తామనే హామీని కేవలం మాటలకే పరిమితం చేస్తుందా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. గ్రామ సంస్కృతికి నిలువెత్తు సాక్ష్యంగా, రైతులకు జీవనాధారంగా, మహిళల బతుకమ్మ సంబరాలకు వేదికగా, ప్రజల నిత్యజీవితంలో భాగమైన ఎర్ర చెరువు అభివృద్ధి ఎప్పుడన్నది గుమ్మడిదల ప్రజల ప్రశ్నగా మారింది. మినీ ట్యాంక్‌బండ్ కల నిజమవుతుందా గత హామీల మాదిరిగానే మరో ఎన్నికల నినాదంగా మిగిలిపోతుందా? అనే చర్చ ప్రజల్లో జోరుగా సాగుతోంది. ఇప్పటికైనా పాలకులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎర్ర చెరువు సుందరీకరణకు చర్యలు చేపట్టి, గుమ్మడిదల ప్రజల ఎన్నాళ్లనో ఉన్న ఆకాంక్షను నెరవేర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గొల్లపల్లికి అసలు సెక్రటరీ ఎవరు?

## నెల రోజుల వ్యవధిలోనే నలుగురు పంచాయతీ కార్యదర్శుల మార్పు

- పరిపాలనలో తీవ్ర గందరగోళం, అయోమయం
- వారానికో కొత్త సెక్రటరీ రావడంతో నిలిచిన గ్రామాభివృద్ధి
- పన్నుల వసూళ్లు, ధ్రువపత్రాల జారీ లేక సామాన్య ప్రజల అవస్థలు
- మునిదేవునిపల్లి, గుంతపల్లి, అలియాబాద్ కార్యదర్శులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు
- ఉన్నతాధికారుల మధ్య కొరవడిన సమన్వయం
- తెరవెనుక సాగుతున్న పైరవీలు

**కొండాపూర్, జూన్ 17(సిరి న్యూస్): కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో కార్యదర్శుల బదిలీల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఏకంగా నలుగురు పంచాయతీ కార్యదర్శులు మారడం పట్ల సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనాలోచిత మార్పుల వల్ల పంచాయతీ పరిపాలన పూర్తిగా గందరగోళంలో పడిపోయిందని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**




### స్తంభించిన పంచాయతీ సేవలు..

ప్రతి వారం ఒక కొత్త కార్యదర్శి బాధ్యతలు స్వీకరిస్తుండటంతో స్థానికం గా ఎలాంటి పనులు ముందుకు సాగడం లేదు. నిత్యం ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలకు పన్నుల వసూళ్లు, జనన, మరణ ధ్రువపత్రాల జారీ వంటి అత్యవసర సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల మధ్య కనీస సమన్వయం లోపించడంతో ఎన్నో ముఖ్యమైన గ్రామాభివృద్ధి ఫైళ్లు పెండింగ్‌లోనే ఉండిపోయాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

### అవకతవకలు కప్పిపుచ్చేందుకే పైరవీల బదిలీలు?

గొల్లపల్లి పంచాయతీలో గతంలో జరిగిన కొన్ని ఆర్థిక అవకతవకలు, నిధుల దుర్వినియోగం గురించిన ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకే ఈ తరచూ బదిలీల డ్రామా ఆడుతున్నారనే సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి. మొదట ఇక్కడ పనిచేసే కార్యదర్శి డిప్యుటేషన్‌పై వెళ్లగా.. ఆ తర్వాత మునిదేవునిపల్లి, గుంతపల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన ముగ్గురు కార్యదర్శులకు ఒకరి తర్వాత ఒకరికి ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు అప్పగించారు. విచిత్రమేమిటంటే, చివరగా మళ్లీ అదే డిప్యుటేషన్‌పై వెళ్లిన పాత కార్యదర్శికే బాధ్యతలు అప్పగించడం వెనుక పెద్ద ఎత్తున పొలిటికల్ పైరవీలు జరిగాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

### జిల్లా అధికారుల విచారణకు డిమాండ్..

తరచూ జరుగుతున్న బదిలీల వెనుక ఉన్న అసలు రహస్యాలను వెల్లడించాలని, ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గొల్లపల్లికి ఇన్చార్జ్ ల తో పనిలేకుండా ఒకే స్థిరమైన కార్యదర్శిని నియమించి పంచాయతీ పరిపాలనను గాడిలో పెట్టాలని, కార్యాలయంలో పారదర్శకత పెంచేలా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారు.